# వైఎస్ఆర్-అన్నమయ్య

తెలుగు జాతీయ దినపత్రిక

# వార్త

ఆదివారం 11 మే 2025


## అర్హులందరికీ రేషన్ కార్డులు

### మంత్రి మండిపల్లి రాంప్రసాద్ రెడ్డి

**రాయచోటి, మే 10 ప్రబాతవార్త :**



ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు అర్హులందరికీ సంక్షేమ పథకాలు అందించి పేదరికం లేని సమాజాన్ని నిర్మించేందుకు విశేష కృషి చేయడం జరుగుతుందని మంత్రి మండిపల్లి రామ్ ప్రసాద్ రెడ్డి పేర్కొన్నారు. శనివారం మండలంలోని బోరెడ్డి గారిపల్లెలోని తమ నివాసంలో ప్రజా దర్బార్ కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ గతంలో పేదలకు సంక్షేమ పథకాలు అందక ఎన్నో ఇబ్బందులు ఎదుర్కొనే వారిని కూటమి ప్రభుత్వం ఏర్పడిన తర్వాత నిజమైన పేదలను గుర్తించి వారందరికీ సంక్షేమ పథకాలు అందజేయడం జరుగుతుందన్నారు. త్వరలో అర్హులకు నూతన పెన్షన్లు, రేషన్ కార్డులు, ఇల్లు మంజూరు చేయడం జరుగుతుందన్నారు. ప్రభుత్వం అందించే పథకాలను పేదలందరూ సద్వినియోగం చేసుకొని ఆర్థిక అభివృద్ధి చెందాలన్నారు. ఈ సందర్భంగా జిల్లా నలుమూలల నుంచి వచ్చిన ప్రజల అర్జీలను మంత్రివర్యులు స్వీకరించి వాటి పరిష్కారానికి సంబంధిత అధికారులకు ఫోన్ చేసి అక్కడికక్కడే పరిష్కరించడం జరిగింది.

## విజ్ఞాన విహార యాత్రకు బస్సులో ఏర్పాటు

**బద్వేలు అర్బన్ ,మే 10, ప్రభాతవార్త**

ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర రోడ్డు రవాణా సంస్థ, విజ్ఞాన విహార యాత్రబద్వేల్ డిపో ఆధ్వర్యంలో ప్రత్యేక బస్సులు నడుపుతుందని విద్యాసంస్థలు ,ప్రజలు, విద్యార్థులు,భక్తులు సద్వినియోగం చేసుకోవాలని బద్వేలు డిపో మేనేజర్ నిరంజన్ తెలిపారు.ఆ య న శనివారం పోరుమామిళ్ళలోని ఆర్టీసీబస్టాండ్‌ను పరిశీలించారు. ఈసందర్భంగా ఆయన మీడియాతో మాట్లాడుతూబద్వేల్ డిపో నుండి ఈనెల 18 వ తేది ఆదివారము ఉదయం 06.59 నిమిషములకు శ్రీహరికోట శ్రీశాట్1బి రాకెట్ ద్వారాపీఎస్ఎల్ వి సి61 ఉపగ్రహాన్నినండీ రాకెట్ ప్రయోగించనున్నారు.దీన్నిసందర్శిం చుటకు 17 రాత్రి10 గంటలకి ఎక్స్ ప్రెస్ నునడుపుతున్నామని ఒక్కొక్క రికి టికెట్ ధర బద్వేల్ నుండి.800 రూపాయలు ఉందన్నారు. ఉదయం 6.59 గంట లకు రాకెట్ లాంచింగ్ చూసిన తరువాత పరిసర ప్రాంతాలైన. సూళ్ళూరు పేట అమ్మవారి గుడి (చెంగాలమ్మ గుడి),పులిఖాట్ సర స్సు. నేలపట్టుపక్షుల నివాసక్షేత్రం, పెంచలకోన కూడా చూపుతామన్నారు. ఇస్రో స్లాట్ బుకింగ్ కొరకువిద్యా సంస్థల నుండి రిజిస్ట్రేషన్ విద్యార్థు ల ఆన్లైన్ రిజి స్ట్రేషన్ కొరకుమీవి ద్యాసంస్థ నుండి వచ్చే వారి విద్యార్థిని,విద్యార్థి, టీచర్లు/లెక్చరర్లు/హెడ్మాస్ట ర్లు, విద్యాసం స్థల కరస్పాండెంట్లు ఆధార్ కార్డులుజిరాక్స్ మాకుఇవ్వా లని కోరారు. అదేవిధంగాపెంచలకోన స్వయంభు శ్రీ పెనుశిల లక్ష్మీ నృసింహ స్వామి వారి బ్రహోత్స వములను పురస్క రించుకుని 10వతేది శనివారం నుండి 12 వతేదిసోమవారం వరకు గంట గంటకు బద్వేలునుండిప్రత్యేకబస్సులు పెంచలకోనకు నడుపబడుతా యన్నారు. అదేవిధంగాఈనెల17తేదీశుక్రవారం రాత్రి 8 గంటలకు బయలు దేరి వివిధప్రదేశాలుచూసుకొనిమైసూరు ప్యాలెస్ విహార యాత్ర బస్సు ను నడుపుతున్నామని 19వతేది ఆది వారం ఉదయం బద్వేలకు చేరుతుందన్నారు. ఇందులోబృందావన్ గార్డెన్స్ (మ్యూజికల్ లైట్‌షో), చామరా జేంద్ర జూలాజికల్ పార్క్, శాండ్ మ్యూ జియం,మహారాజా ప్యాలెస్, సెలెబ్రిటీవక్స్, మ్యూజియం, లుచూపడుతుందన్నారు. ఇందులోఒక్కొక్క రికి 1800 రూపాయల టికెట్ చెల్లించాలని కోరారు.ప్రతిఒక్కరు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని,వివరాలకు మరిన్ని వివరాలకు 99592 25779 సంప్ర దించాలని కోరారు.

### పోలీసు అధికారుల దర్యాప్తు

# నైపుణ్యాలను మెరుగుపర్చేడమే ప్రధాన లక్ష్యం






**కడప మే 10: ప్రబాతవార్త :**

నేరం చేసిన నిందితులు ఎట్టి పరిస్థితులలో చట్టం నుండి తప్పించుకోకూడదని, నేరం చేసిన వారికి తప్పకుండా శిక్షపడేలా చూడాలి అంటే నేరస్థుడు నేరస్థలంలో వదిలిన భౌతిక సాక్ష్యాధారాలను సేకరణ, దర్యాప్తు చేయు విధానంలో అధునాతన సాంకేతిక పరిజ్ఞానం సహాయంతో సాక్ష్యాలను సేకరించు విధానాలపై మంచి నైపుణ్యం కలిగి ఉండాలనే రాష్ట్ర డి.జి.పి శ్రీ హరీష్ కుమార్ గుప్తా ఐ.పి.ఎస్.గారి ఆదేశాల మేరకు కర్నూల్ రేంజ్ డి.ఐ.జి డా. కోయ ప్రవీణ్ ఐ.పి.ఎస్ ఉత్తర్వుల మేరకు జిల్లా ఎస్.పి శ్రీ ఇ.జి అశోక్ కుమార్ ఐ.పి.ఎస్ పర్యవేక్షణలో స్థానిక పెన్నార్ పోలీస్ కాన్ఫరెన్స్ హాలులో వర్క్‌షాప్ నిర్వహించారు. పోలీసు అధికారులకు, సిబ్బందికి, ప్రభుత్వాస్పత్రి వైద్యులు, పబ్లిక్ ప్రాసిక్యూటర్లకు ఫోరెన్సిక్ ఆధారాల సేకరణ, నిర్వహణ, చైన్ ఆఫ్ కస్టడీ మార్గదర్శకాలు, నేర పరిశోధనలో అనుసరించవలసిన విధి విధానాలు, ఆధునిక శాస్త్రీయ ప్రమాణాలు తదితర అంశాలపై జిల్లా ఎస్పీ శ్రీ ఇ.జి అశోక్ కుమార్, ఐ.పి.ఎస్ పర్యవేక్షణలో ఫోరెన్సిక్ నిపుణులచే వర్క్ షాప్‌లో భాగంగా ప్రత్యేక శిక్షణ ఇవ్వడం జరిగింది. ఈ సందర్భంగా జిల్లా ఎస్పీ శ్రీ ఇ.జి అశోక్ కుమార్ ఐ.పి.ఎస్ మాట్లాడుతూ నేర స్థలం పరిశోధనలో దర్యాప్తు అధికారులు ఆధారాలు సేకరించవలసిన సమయంలో అందుకు అనుగుణంగా నేరం జరిగిన చోటుకు పోలీసులు ఏ విధంగా రక్షణ కల్పించాలి, నేర స్థలంలో డి.ఎన్.ఏ.,రక్త నమూనాలు, మానవ అవయవాలు, నార్కోటిక్స్, మత్తు పధార్థాలు, వివిధ రకాల విషాలు, ఆడియో, వీడియో, వివిధ పత్రాలు, భౌతిక సాక్ష్యాధారాలను ఏవిధంగా సేకరించాలి, ప్యాకింగ్, నిల్వ, భద్రపరచడం, లెటర్ ప్రిపరేషన్, ఫోరెన్సిక్ ల్యాబ్ నుంచి నివేదికను వారంలోనే పొందే విధానం, కోర్టుకు తీసుకెళ్లే సమయంలో పాటించవలసిన జాగ్రత్తలు అనే అంశాలపై వర్క్ షాప్ లో ప్రముఖ ఫోరెన్సిక్ నిపుణుల తో శిక్షణ తరగతులు నిర్వహించడం జరిగిందని తెలిపారు. నేరస్తులకు కోర్టుల్లో శిక్షలు పడితేనే నేరాలు తగ్గుతాయన్నారు. ఆ దిశగా అత్యంత అధునాతన శాస్త్రీయ ప్రమాణాలు, పద్ధతులు అందిపుచ్చుకుని కేసులు దర్యాప్తు చేపట్టి కేసులు విచారణ ప్రారంభమైన సమయంలో పబ్లిక్ ప్రాసిక్యూటర్లు సమన్వయంతో దోషులకు శిక్షలు పడేలా చర్యలు తీసుకోవాలని సూచించారు. మారుతున్న పరిస్థితులకు అనుగుణంగా శాస్త్రీయ పద్ధతిలో కేసుల దర్యాప్తు ఉండాలన్నారు. దర్యాప్తు అధికారులకు ఫోరెన్సిక్ భౌతిక ఆధారాల సేకరణలో పూర్తి స్థాయిలో అవగాహన ఉండాలన్నారు. నేర స్థలం పరిశోధనలో ప్రతి సాక్ష్యం కీలకమని జిల్లా ఎస్పీ పేర్కొన్నారు. నిపుణులు చెప్పే ప్రతీ అంశాన్ని క్షుణ్ణంగా అవగాహన చేసుకోవాలని జిల్లా ఎస్పీ సూచించారు. ఈ సదస్సులో ఫోరెన్సిక్ నిపుణులు సంఘటనా స్థలంలో నార్కోటిక్స్, మత్తు పదార్థాలు, వివిధ రకాల ప్రాణాంతకమైన విషాలు, డిఎన్ఏ, రక్త నమూనాలు, మానవ అవయవాలకు సంబంధించిన సాక్ష్యాల సేకరణ, సైబర్ నేరాలలో పాటించవలసిన అంశాలు, ఆడియో, వీడియో, ముఖ్యమైన పత్రాల సేకరణలో పాటించవలసిన మెళకువల గురించి కూలంకషంగా వివరించారు.సేకరించిన సాక్షాధారాలను ఏ విధంగా భద్రపరచాలి.. భద్రపరిచిన వాటిని ఫోరెన్సిక్ ల్యాబ్ లకు పంపే సమయంలో ఎలా ప్యాకింగ్ చేయాలి. సదరు ఆధారాల ద్వారా ఎలాంటి సమాచారం కోరుకుంటున్నామో ఎలా తెలియజేయాలి.. వంటి అంశాలను గూర్చి విపులంగా వివరించారు. సాక్ష్యాల సేకరణలో చేయకూడని పొరపాట్లు గురించి విపులంగా విశదీకరించారు. నిపుణులు తెలియజేసిన అంశాలకు గురించి, పోలీస్ అధికారులు వారికున్న సందేహాలను అడిగి నివృత్తి చేసుకున్నారు.అనంతరం వర్క్ షాపులో పాల్గొన్న ఫోరెన్సిక్ నిపుణులు హాసిం బాషా, డా.ఎం.కిషోర్ కుమార్ రెడ్డి, కుమారస్వామి, శ్యాంప్రసాద్ లను జిల్లా ఎస్.పి శ్రీ ఇ.జి అశోక్ కుమార్ ఐ.పి.ఎస్ శాలువా కప్పి ఘనంగా సత్కరించి, జ్ఞాపికలను బహూకరించారు.ఈ వర్క్ షాప్ కార్యక్రమంలో జిల్లా యస్.పి.తో పాటు అదనపు ఎస్.పి(అడ్మిన్) శ్రీ కె.ప్రకాష్ బాబు, డి.డి ప్రాసిక్యూషన్స్ ఎస్.ఖదీరున్నీసా, స్పెషల్ బ్రాంచ్ డిఎస్పీ ఎన్.సుధాకర్, కడప డి.ఎస్.పి జి.వెంకటేశ్వర్లు, ప్రొద్దుటూరు డి.ఎస్.పి పి.భావన, మైదుకూరు డి.ఎస్.పి రాజేంద్రప్రసాద్, మహిళా పి.ఎస్ డి.ఎస్.పి బాలస్వామి రెడ్డి, ట్రైనీ డి.ఎస్.పి భవాని, డిసిఆర్బి సిఐ ఈశ్వర్ రెడ్డి, ఎస్.బి ఇన్స్పెక్టర్ దారెడ్డి భాస్కర్ రెడ్డి, పబ్లిక్ ప్రాసిక్యూటర్లు, ఏ.పి.పి లు, ప్రభుత్వ ఆసుపత్రి వైద్యులు, సర్కిల్ ఇన్స్పెక్టర్లు, ఎస్సైలు, సిబ్బంది పాల్గొన్నారు.

## 4 కేజీల 100 గ్రాముల గంజాయి పట్టివేత

### ముగ్గురు అరెస్ట్

**రాయచోటి, మే 10 ప్రభాతవార్త:**

మండల కేంద్రంలోని చిన్నమండెం కస్పాలో శనివారం రాయచోటి రూరల్ సిఐ వరప్రసాద్, యస్ ఐ సుధాకర్ సిబ్బంది తో కలిసి పక్కా సమాచారం మేరకు దాడి చేసి గంజాయి స్మగ్లింగ్ చేస్తున్న కలకడ మండలం కోన గ్రామానికి చెందిన షేక్ ఇమామ్ సాబ్,చిన్నమండెం కస్పాకు చెందిన ఇమ్రాన్ ఖాన్,షేక్ ఆసీమ్ లను అరెస్టు చేసి వారి వద్ద నుండి 4 కేజీల 100 గ్రాముల గంజాయి స్వాధీనం చేసుకున్నారు. వారిని కోర్టుకు హాజరు పరిచారు. ఈ కార్యక్రమంలో సిబ్బంది పాల్గొన్నారు.

## ఘనంగా ప్రారంభమైన బ్రహ్మోత్సవాలు

### వైభవంగా ధ్వజారోహణం

**రాజంపేట అర్బన్, మే10 ప్రభాతవార్త**



కోరిన కోరికలు తీర్చే భువనగిరి పల్లె లక్ష్మీనరసింహస్వామి బ్రహ్మోత్సవాలు శనివారం వైభవంగా ప్రారంభమయ్యాయి. మొదటి రోజు కావడంతో గణపతి పూజ, స్వస్తివాచనం, పంచామృత అభిషేకం ,సహస్రనామార్చనతో శాస్త్రోక్తంగా బ్రహ్మోత్సవాలను ప్రారంభించారు. దివంగత అర్చకులు జయంతి రఘు శర్మ కుటుంబీకులు పాల్గొని స్వామికి పూజలు నిర్వహించారు. అనంతరం రాత్రి బ్రహ్మోత్సవాల నేపథ్యంలో ధ్వజారోహణ కార్యక్రమం అంగరంగ వైభవంగా జరిగింది. భువనగిరి పల్లి గ్రామం నుంచి భువనగిరి పల్లె కొండ మొత్తం విద్యుత్ అలంకరణతో కలకలాడుతోంది. మొదటి రోజు పూజల్లో ఆలయ ధర్మకర్తల మండలి సభ్యులు పూల హరిప్రసాద్, కావేరి గారి వెంకటరమణ, నామాల రాజశేఖర్, కంబాయి గారి సుబ్బ నరసింహులు, మన్నేరు లక్ష్మీ నరసయ్య, కొమ్మూరు సుబ్బ నరసయ్య పాల్గొన్నారు.



విద్యుత్ దీపాల అలంకరణలు భువనగిరి పల్లె ఆలయం

# వీరుడా నీకు వందనం

**సుండుపల్లె, మే 10, ప్రభాతవార్త:**



మండల పరిధిలోని చిన్నగొల్లపల్లె గ్రామ పంచాయతీలో గ్రామ సర్పంచ్ రామా జయచంద్ర ఆధ్వర్యంలో భారతమాత ముద్దుబిడ్డకి ఆంధ్రప్రదేశ్, సత్య సాయి జిల్లాకి చెందిన గిరిజన ముద్దుబిడ్డ మురళి నాయక్‌కు ఘన నివాళులర్పించారు, దేశ సరిహద్దుల్లో శత్రువు మూకలతో పోరాడి భారత మాత వడిలో వీరమరణం పొందిన యావత్ భారతదేశం శ్లోక సంద్రంలో మునిగిపోయింది, నీ మరణం శత్రువులకు శాపంగా మారుతుందని మా కన్నీటితో నీకు ఘన నివాళులర్పిస్తున్నాము, ఆయన ఆత్మకు శాంతి చేకూరాలని మోనం పాటిస్తూ మా మదిలో నిన్ను స్మరించుకుంటూ జోహార్ వీర జవాన్ మీ మరణం ఆదర్శంగా నిలుస్తుందని భారత దేశ పౌరులుగా ఇదే మా నినాదం భారత్ మాతాకీ జై అంటూ నినాదాలు చేశారు. ఈ కార్యక్రమంలో నివాళులర్పించిన లగ్గిశెట్టి బాబు, బస్సా వెంకటరమణ, వడతల జగన్మోహన్ రెడ్డి, విజయ్ కుమార్, విశ్వనాథ్, వెంకటేష్, నేతి రామ్మోహన, బసగాని రాజశేఖర్,రెడ్డిచర్ల రామ్ మోహన్ విజయ్ శేఖర్ తదితరులు పాల్గొన్నారు.

## తాగునీటి సమస్యపై ప్రత్యేక దృష్టి సారిస్తాం

### కొత్త బోర్లు ఏర్పాటు చేసి సమస్యని అధిగమిస్తాం సర్పంచ్ ఆర్.శ్రీనివాసులు

**వేంపల్లె మే,10:(ప్రభాత వార్త)**



స్థానిక పంచాయతీ పరిధిలోని ఆయా ప్రాంతాల్లో తలెత్తిన తాగునీటి సమస్యపై ప్రత్యేక దృష్టి సారిస్తామని సర్పంచ్ ఆర్.శ్రీనివాసులు అన్నారు. శనివారం సర్పంచ్ చాంబర్ లో ఆయన వార్డు సభ్యులతో సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా వార్డు సభ్యులు తమ పరిధిలోని వివిధ సమస్యలను ఆయన దృష్టికి తీసుకెళ్లారు. అనంతరం సర్పంచ్ మాట్లాడుతూ వేంపల్లె పంచాయతీ పరిధిలోని అన్ని ప్రాంతాల్లో ఏ సమస్య ఉన్నా వెంటనే పరిష్కారానికి చర్యలు తీసుకుంటామని తెలిపారు. ప్రస్తుతం వేసవి రిత్యా నెలకొన్న తాగునీటి సమస్యను డిస్ట్రిక్ మినరల్ ఫండ్(డిఎంఎఫ్) ద్వారా కొత్త బోర్లను ఏర్పాటు చేసి ఆ సమస్యను అధిగమిస్తామన్నారు. ఎండలు తీవ్రంగా కావడం, తాగునీటి బోర్లు ఎండిపోయి సమస్య తలెత్తిందని, వీటిని అధిగమించేందుకు చర్యలు తీసుకుంటున్నామని వెల్లడించారు. అలాగే ఏ సమస్య ఉన్నా తన దృష్టికి తీసుకురావాలని, వెంటనే పరిష్కారానికి కృషి చేస్తామని సర్పంచ్ సూచించారు. ఈ కార్యక్రమంలో పంచాయతీ జూ. అసిస్టెంట్ హరికృష్ణ, వార్డు సభ్యులు పాల్గొన్నారు.

## భారత సైన్యం ధైర్యంగా ఉండాలని ప్రత్యేక పూజలు



వృద్ధాశ్రమంలో అన్నదానం చేస్తున్న దృశ్యం

**పీలేరు, మే 10 ప్రభాతవార్త :**

భారతీయుల రక్షణ కోసం రాత్రింబవళ్లు కంటిమీద కునుకు లేకుండా యుద్ధంలో ఉంటున్న భారత సైన్యానికి మద్దతుగా ఉంటూ వారిలో ఆత్మస్థైర్యాన్ని పెంపొందిద్దామని నల్లవీర గంగాభవాని అమ్మవారి ఆలయ ధర్మకర్త మొగ్రంరెడ్డి రాంకుమార్రెడ్డి, భాజపా జిల్లా ప్రధాన కార్యదర్శి పులి నరేంద్రకుమార్రెడ్డి లు అన్నారు. భారత సైన్యానికి ఆయుషు, ఆరోగ్యం, బలం, ధైర్యం ప్రసాదించాలని కోరుతూ ఆదివారం రాంకుమార్రెడ్డి ఆధ్వర్యంలో స్థానిక శ్రీ చౌడేశ్వరి వృద్ధాశ్రమంలో వృద్ధులకు అన్నదానంతో పాటు పాలు, పండ్లు, రొట్టెలు పంచిపెట్టారు అలాగే నరేంద్రకుమార్రెడ్డి ఆధ్వర్యంలో స్థానిక శ్రీ లక్ష్మీకామేశ్వరి అమ్మవారి ఆలయంలో శత్రు సైన్యమును జయించాలని కోరుతూ ఆలయప్రధాన అర్చకులు గోనవరం శీనాస్వామి ఆధ్వర్యంలో ప్రత్యేక హోమాలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో మార్కెట కమిటీ చైర్మన్ కోసూరి చంద్రమోళి, సీనియర్ క్రీడాకారుడు సాయిబార్గవ్, భాజపా నాయకులు విష్ణు చైతన్య, తెదేపా నాయకులు రామకృష్ణ ఆనంద, రామచంద్ర, శేఖర, ఆనందశెట్టి, ఆదినారాయణ, రమణారెడ్డి పాల్గొన్నారు.

## అనారోగ్యంతో మాజీ సైనికుడు మృతి

**ప్రొద్దుటూరు అర్బన్, మే 10 ప్రభాతవార్త :**

మాజీ సైనికుడు ఎమ్ వెంకట కొండయ్య (83)అనారోగ్య కారణాలతో ఆయన స్వగ్రుహము నందు తుది శ్వాస విడిచారు. ఆయన భారత వాయుసేనలో 38 సంవత్సరాలు సేవలందించి 2000 సంవత్సరంలో పదవీవిరమణ చేశారు. ప్రొద్దుటూరు మాజీ సైనిక సంక్షేమ సంఘ అధ్యక్షుడు నేట్ల బాల వీరారెడ్డి ఆయన మృతి పట్ల సంతాపం ప్రకటనలో మాట్లాడుతూ ఒక నెల క్రితం వరకు మన అసోసియేషన్ సేవా కార్యక్రమాల్లో చాలా చురుకుగా పాల్గొనె వెంకట కొండయ్య మరణించడం మనందరికీ చాలా బాధాకరమని, దేవుడి దయవల్ల ఆయన పిల్లలు మంచి ఉద్యోగాలలో ఉన్నారని ఆయన అంతిమయాత్ర ఆదివారం ఉదయం 9 గంటల నుండి వసంత పేట మోరీల దగ్గర నుండి ప్రారంభమవు తుందని వసంత పేట మోరీల దగ్గరికి చేరుకోవాలని ఆయన కోరారు.

## సిద్దేశ్వరం అలుగుకై మే 31న

## చలో సంగమేశ్వర కార్యక్రమాన్ని జయప్రదం చేయండి

**ప్రొద్దుటూరు క్రైం, మే 10, ప్రభాతవార్త:**

మైదుకూరు నియోజకవర్గ పరిధిలోని మిట్టమానుపల్లె గ్రామ పంచాయతీ నందు కరపత్రాల ఆవిష్కరణలో ఏపీ రాష్ట్రాభివృద్ధి వేదిక స్టేట్ కన్వీనర్ గంజికుంట నాగరాజు పిలుపు మేరకు రాయలసీమ సాగునీటి సాధన సమితి అధ్యక్షులు బొజ్జ దశరథ రామ్‌రెడ్డి ఆధ్వర్యంలో మే నెల 31న సిద్దేశ్వరం అలుగు ప్రజా శంకుస్థాపన 9వ వార్షికోత్స వ సంగమేశ్వర సభను జయప్రదం చేయాలన్నారు. ఈ సందర్భంగా కరపత్రాలు విడుదల చేయడం జరిగింది. అనంతరం స్టేట్ కన్వీనర్ నాగరాజు మాట్లాడుతూ ఏపీ అంటే అమరావతి పోలవరం కాదు అందరి ప్రదేశ్ అంటే రాష్ట్ర విభజన చట్టంలో పొందుపరిచిన అంశాలను అమలు చేయడంతో పాటు రాయలసీమకు ప్రత్యేక ప్యాకేజీ, కడప జిల్లాలో ఉక్కు పరిశ్రమ, పెండింగ్‌లో ఉన్న ప్రాజెక్టులు పూర్తి చేసి సాగునీరు తాగునీరు అందించాలని కడపలో ఎర్రచందన ఆధారిత పరిశ్రమలు ఏర్పాటు చేయాలని రాయలసీమ వ్యాప్తంగా మూతపడిన పరిశ్రమలను తెరిపించి నిరుద్యోగ యువతకు ఉద్యోగ ఉపాధి అవకాశాలు కల్పించాలని శ్రీశైలం ప్రాజెక్టు పూర్తిగా రాయలసీమ తాగునీరు, సాగునీటికే పరిమితం చేయాలని కృష్ణానది సాగునీటికే పరిమితం చేయాలని కృష్ణానది యాజమాన్యం కర్నూలులో ఏర్పాటు చేయాలని యువత భవిష్యత్తుకు విద్యాలయాలు పరిశ్రమలు అమరావతి ప్రీడంతో సీమ యువతకు ఉద్యోగాలు ఇవ్వాలని, హంద్రీనివా తెలుగు గంగ గాలేరు నగరి వెలుగొండ ప్రాజెక్టులు మూడేళ్లలో పూర్తికి చర్యలు చేపట్టాలన్నారు. మే 31న సంగమేశ్వరం వద్ద జరగనున్న భారీ బహిరంగ సభకు ఉమ్మడి కడప జిల్లా వ్యాప్తంగా విద్యార్థులు, యువకులు, కవులు, రచయితలు, మేధావులు, రైతులు, కార్మికులతో పాటు సాధారణ ప్రజానీకం పాల్గొని పెద్దఎత్తున జయప్రదం చేయాలని పిలుపునిచ్చారు. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు ప్రజా సభల్లో కేవలం మాటలకే పరిమితం అవుతూ సమయాన్ని వృథా చేస్తున్నారని ఇప్పటికే కరవు సీమగా ఉన్న రాయలసీమలో రైతాంగం కొట్టుమిట్టాడుతోందని రైతు ఆత్మహత్యలకు ప్రభుత్వమే బాధ్యత వహించి సత్వర న్యాయం చేయాలన్నారు. ఈ కార్యక్రమంలో ఏపీ రాష్ట్రాభివృద్ధి వేదిక స్టేట్ కన్వీనర్ గంజికుంట నాగరాజుతో పాటు ఉమ్మడి కడప జిల్లా రైతు సంఘాల సమన్వయ సమాఖ్య అధ్యక్షులు చాగంరెడ్డి వీరనారాయణరెడ్డి, రైతులు, రైతు కూలీలు లక్ష్మీదేవి, మూర్తి, సుబ్బరాయుడు, రెడ్డన్న తదితరులు పాల్గొన్నారు.



# మజ్జిగ వితరణ అభినందనీయం

### వనితా క్లబ్ అధ్యక్షురాలు చింతకుంట ధనలక్ష్మి

**బద్వేల్ అర్బన్ మే 10 ప్రభాతవార్త :**

మండుతున్న వేసవి కాలాన్ని దృష్టిలో పెట్టుకొని ప్రజల దాహార్తి తీర్చుట కొరకు శ్రీ సాయి సుధా టెక్స్‌టైల్స్ యజమాని ముచ్చర్ల సుధాకర్ రావు మైదుకూరు రోడ్డు మంచినీటి చలివేంద్రం వద్ద సుమారు 4,00 మందికి పైగా మజ్జిగ వితరణ కార్యక్రమాన్ని ఆర్యవైశ్య వర్తక సంఘం అధ్యక్షులు కే,వి సుబ్బారావు, వాసవి క్లబ్ అధ్యక్షులు అనుమల శెట్టి సిద్దయ్య, వనిత క్లబ్ అధ్యక్షురాలు చింతకుంట ధనలక్ష్మి, వల్లంకొండు ధనలక్ష్మి మరియు ముచర్ల సత్యనారాయణ చేతుల మీదుగా పలువురికి మజ్జిగ వితరణ కార్యక్రమాన్ని నిర్వహించడం జరిగింది, ఈ సందర్భంగా వనిత క్లబ్ అధ్యక్షురాలు చింతకుంట ధనలక్ష్మి వాసవి క్లబ్ అధ్యక్షులు అనుముల శెట్టి సిద్దయ్యతో పాటు పలువురు మాట్లాడుతూ భగభగమంటున్న బానుడు ప్రతాపానికి ప్రజలు బయట తిరగాలంటేనే అనేక ఇబ్బందులు పడుతున్నటువంటి ఈ సందర్భంలో ప్రజల దాహార్తి తీర్చుట కొరకు మంచినీటి చలివేంద్రం వద్ద ప్రజలకు చల్లని నీరు ఇవ్వడమే కాకుండా, ప్రజలకు చల్లని క్వాలిటీ మజ్జిగ వితరణ చేయడం ఎంత సంతోషించదగ్గ విషయం అన్నారు, ముచ్చర్ల సుధాకర్ రావు దానధర్మాలకు ప్రతీ కగా అనేక దేవాలయాలకు వారి వంతు సహాయ సహకారాలు అందజేస్తూ ఆపదలో ఉన్న వారికి కూడా వారి శక్తి కొద్ది వారు విరాళాలు అందజేయడంలో వారు సహృదయంతో ముందుకు వచ్చి సేవా కార్యక్రమంలో వారి వంతు సహాయంగా ముందుకు రావడం ఎంతో సంతోషకరమన్నారు, అనంతరం వారు అందించిన సేవలను అభినందించారు, మరి కొందరు దాతలు ముందుకొచ్చి వేసవికాలంలో ప్రజల దాహార్తి తీర్చుట కొరకు కృషి చేయాలన్నారు, ఈ కార్యక్రమంలో అడ్వకేట్ తుమ్మలపెంట సాయి శరణ్, ముచ్చర్ల ప్రవీణ్,అనిల్ కృష్ణ తోపాటు పలువురు పాల్గొన్నారు.



## వై శాఖ మాసంలో శ్రీ వేంకటేశ్వర స్వామికి విశేష పూజలు

**బద్వేల్ అర్బన్ మే 10 ప్రభాతవార్త :**



బద్వేల్ పట్టణంలోని సిద్ధవటం రోడ్డులో వెలిసిన మహాలక్ష్మి గోదాదేవి సమేత శ్రీ వేంకటేశ్వర స్వామి, అభయ అంజనేయ స్వామి దేవాలయంలో శనివారం ఆలయ పూజారి వీరేశచార్యులు ఆధ్వర్యంలో వేంకటేశ్వర స్వామికి పంచామృత అభిషేకం, కుంకుమ అర్చన పలు రకాల విశేష పూజలు వైభవంగా నిర్వహించడం జరిగింది,ప్రత్యేక అభిషేక దాతలుగా గోపాల్ కృష్ణ సతీమణి రాజేశ్వరి, విజిత కుమారి కుమార్తె హేమ వసంత, ఆడిటర్ గండి కోట శివ కుమార్ సతీమణి సుభద్ర, గొడిసి పాటి అంకయ్య ధర్మ పత్ని సతీమణి కుటుంబ సభ్యులకు స్వామి వారి సన్నిధిలో ప్రత్యేక పూజలు నిర్వహించి తీర్థప్రసాదాలను అందజేయడం జరిగింది.

## భారత సైనికులకు శ్రీవారి ఆశీస్సులు మెండుగా ఉండాలి.

### వైకాపా సమన్వయకర్త నిస్సార్ అహమ్మద్

మదనపల్లె మే 10 ప్రభాతవార్త.



భారత సైనికులకు ఆయురారోగ్యాలు, శత్రువులపై పోరాటం చేసే శక్తి,యుక్తులు ప్రసాదించాలని మదనపల్లె పట్టణంలో శ్రీ ప్రసన్న వెంకటేశ్వర స్వామి ఆలయంలో ప్రత్యేక పూజలు చేశామని మదనపల్లె వైఎస్సార్సిపి సమన్వయకర్త నిస్సార్ అహమ్మద్ తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ దేశ ప్రజల రక్షణలో నిమగ్నమైన సైనికులకు వారి కుటుంబాలకు మనమంతా అండగా నిలవాలని పిలుపునిచ్చారు.ఇందులో భాగంగా మదనపల్లె ప్రసన్న వెంకటరమణ స్వామి ఆలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించడం జరిగిందన్నారు.దేశంలో యుద్ధ వాతావరణం నెలకొన్న నేపథ్యంలో భారత సైనికులు తమ ప్రాణాలను పణంగా పెట్టి శత్రువులతో పోరాడుతున్నారని స్పష్టం చేశారు.యుద్ధంలో అశువులు బాసిన మురళి నాయక్ ఆత్మకు భగవంతుడు శాంతిని ప్రసాదించాలని,వారి కుటుంబానికి సానుభూతి తెలిపారు.దేశం ప్రజలు ప్రశాంతంగా వున్నారంటే శత్రువులతో ప్రాణాలను పణంగా పెట్టి పోరాడుతున్న సైనికుల త్యాగాలే ఇందుకు నిదర్శనమన్నారు.భారతదేశం ఎంతో శక్తివంతమైనదని,అందుకు భగవంతుడు ఆశీస్సులు ఉంటే మెరుగైన ఫలితాలు వస్తాయనే విశ్వాసంతో పూజలు చేయడం జరిగిందన్నారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ వైస్ చైర్మన్ జింకా చలపతి,శీలం రమేష్,దండు శేఖర్ రెడ్డి,కొత్తపల్లి మహేష్ బాబు,ఈశ్వర్ నాయక్,మల్లికార్జున రెడ్డి,అనంత మునిశేఖర్,మజ్జిగ కేశవ యాదవ్,పవన్ తేజ,శారదా రెడ్డి,నాగమణితోపాటు నాయకులు,కార్యకర్తలు పాల్గొన్నారు.

## ఆపరేషన్ సింధూర్ విజయవంతం కావాలి

వేంపల్లె మే,10:(ప్రభాత వార్త)



ఆపరేషన్ సింధూర్ విజయవంతం కావాలని బిజెపి జిల్లా ప్రధాన కార్యదర్శి గాలిహరిప్రసాద్ అన్నారు. శనివారం స్థానిక శ్రీ ఆంజనేయ స్వామి ఆలయంలో బిజెపి నాయకులు, విశ్రాంత ఆర్మీ ఉద్యోగులు కలిసి ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా బిజెపి జిల్లా ప్రధాన కార్యదర్శి గాలిహరిప్రసాద్ మాట్లాడుతూ ప్రపంచానికి పెను ముప్పుగా మారిన ఉగ్రవాదాన్ని పెంచి పోషిస్తున్న పాకిస్తాన్ దేశం కవ్వింపు చర్యల కారణంగా కాశ్మీర్ లోని పహాల్గాంలో అమయ పర్యాటక యాత్రికులు చనిపోవడం బాధాకరమన్నారు. దీనికి ప్రతీకారంగా భారత ప్రభుత్వం ఆపరేషన్ సింధూర్ పేరుతో పాకిస్తాన్ లోని ఉగ్ర స్థావరాలపై దాడి చేసిందని, వంద మందికి పైగా ఉగ్రవాదులు హతం కావడం జరిగిందన్నారు. ప్రధాని మోడీ ఆర్టికల్ 370 రద్దు చేశారని, ఈ సందర్భంలో భారత దేశ అభివృద్ధిని చూసి ఓర్వలేక పాకిస్తాన్ ఉగ్రదాదులకు పాల్పిడిందని ధ్వజమెత్తారు. పాకిస్తాన్ మన దేశ పౌరులను చంపిన, మన దేశ సైనికులు ఆ దేశంలోని సామాన్య ప్రజలను చంపకుండా కేవలం ఉగ్రవాదులను మాత్రమే మట్టు బెట్టారన్నారు. ఉగ్రవాదాన్ని రూపుమాపేందుకు దేశ ప్రధాని నరేంద్రమోడీ కృషి ఆమోఘమైందని తెలిపారు. అలాగే సత్యసాయి జిల్లాకు చెందిన మురళి నాయక్ జవాన్ మృతి బాధకరమని, దేశంలోని అన్ని పార్టీలు, వర్గాల ప్రజలు ఆపరేషన్ సింధూర్ కు మద్దతుగా ఉన్నారన్నారు. ఈ కార్యక్రమంలో బిజెపి నాయకులు లక్ష్మిరెడ్డి, సుష్మా, ఈశ్వర్ రెడ్డి, దొంతు సుమన్, రవి యాదవ్, గోపీనాథ్ రెడ్డి, ప్రసాద్ రెడ్డి, వెంకటేష్, లక్ష్మి నారాయణ, సురేష్, విశ్రాంత ఆర్మీ ఉద్యోగులు అనిల్, మస్తాన్, శివయ్య, శివారెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## మూల విరాట్ కు పూజలు పునః ప్రారంభం కావాలి

వేంపల్లె మే,10:(ప్రభాత వార్త)



రాయలసీమ జిల్లాల్లోనే ప్రసిద్ధి గాంచిన గండి వీరాంజనేయ స్వామి దేవస్థానం మూల విరాట్ కు ఉతరాయణ పుణ్యకాలంలోనే, జులై 15 వ తేదీ లోపు పూజలు పునః ప్రారంభం కావాలని ఏపిసిసి ముఖ్య అధికార ప్రతినిధి డా.ఎన్ తులసి రెడ్డి, నియోజక వర్గ సమన్వయ కర్త ధృవకుమార్ రెడ్డి లు ప్రభుత్వానికి విజ్ఞప్తి చేశారు. శనివారం కాంగ్రెస్ నాయకులు, ఆలయ కమిటీ చైర్మన్, సభ్యులు, అధికారులు, అర్చకులు, భక్తులతో కలిసి వారు ఆలయాన్ని సందర్శించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ శేషాచల పర్వత శ్రేణుల మధ్య పవిత్ర పాపాగ్ని నది తీరాన వెలసిన శ్రీగండి వీరాంజనేయ స్వామి దేవస్థానం అతి పురాతనమైందని, గొప్ప క్షేత్ర చరిత్ర కలిగి ఉందన్నారు. రావణ సంహారం తర్వాత అయోధ్యకు తిరిగి వెళ్తూ వాయు దేవుని ఆహ్వానం మేరకు శ్రీరామ చంద్రుడు ఇక్కడ విడిది చేశారన్నారు. కృతజ్ఞతా పూర్వకంగా తన బాణం కొనతో కొండరాతి ఫలకం మీద హనుమంతుని చిత్రాన్ని గీశారన్నారు. వాయు దేవుడు పాపాగ్ని నది మీద రెండు కొండల మధ్య బంగారు తోరణం నిర్మించాడని, పుణ్యాత్ములకు చనిపోయే ముందు కనిపిస్తుందని, వారికి మోక్ష ప్రాప్తి కలుగుతుందని నమ్ముతారన్నారు. క్రీస్తు శకం 1940లో అప్పటి కలెక్టర్ సర్ థామస్ మన్రో కి కనిపించిందని కడప కైఫియత్ లలో రాయబడిందన్నారు. మూల విరాట్టు తప్ప మిగతా నిర్మాణాలన్నిటినీ పునః నిర్మించాలని, ప్రభుత్వం రూ.28 కోట్లు మంజూరు చేసిందని, ఐదేళ్లైనా ప్రారంభం కాలేదన్నారు. మూల విరాట్టుకు కాకుండా బాలాలయంలోనే పూజలు జరుగుతున్నాయని, కొన్నాళ్లు నత్తనడకన పనులు కొనసాగుతున్నాయని తెలిపారు. ప్రస్తుతం పనులు పూర్తై కూడా అధికార కూటమి నాయకులకు తీరిక దొరక్క ప్రారంభానికి నోచుకోలేదన్నారు. ఈ నియోజకవర్గ ఎమ్మెల్యే, మాజీ సిఎం వైఎస్ జగన్మోహన్ రెడ్డికి సమస్యలు ఏ మాత్రం పట్టవని ధ్వజమెత్తారు. ఈ దేవాలయం పునః నిర్మాణ పనులు మొదలు పెట్టాక ప్రారంభమైన కాణిపాకం, అయోధ్య దేవాలయాలు ప్రారంభం అయ్యాయని తెలిపారు. కానీ గండి వీరాంజనేయ స్వామి దేవాలయం మూల విరాట్ పూజలు పునః ప్రారంభం కాలేదన్నారు. ఈ కార్యక్రమంలో ఆలయ కమిటీ చైర్మన్ కావలి క్రిష్ణతేజ, ఇఓ వెంకట సుబ్బయ్య, అర్చకులు కేసరిస్వామి, రాజాస్వామి, నాయకులు రామకృష్ణ, రామాంజనేయరెడ్డి, వెంకటేష్, సుబ్రమణ్యం, అమర్నాథరెడ్డి, ఉత్తన్న, బద్రీ, వేమయ్య, నాగరాజు, రమణ, వేమారాజా, చందు, సాయి, నాగార్జున, బాషా తదితరులు పాల్గొన్నారు.

## కూటమి నాయకులు...సమస్యలు పట్టించుకోరా!

వేంపల్లె మే,10:(ప్రభాత వార్త)



ఎన్డీఏ కూటమి ప్రభుత్వ నాయకులు, ప్రజల సమస్యలను పట్టించుకోరా! అంటూ ఆమ్‌ఆద్మీపార్టీ జిల్లా కోఆర్డినేటర్ రహంతుల్లా ప్రశ్నించారు. శనివారం ఆ పార్టీ జిల్లా సహాయ కన్వీనర్ దాదాపీర్ తో కలిసి మాట్లాడారు. వేంపల్లె గ్రామ పంచాయతీలో కోట్ల రూపాయలు అవినీతి జరిగిందని, ఆ ఆరోపణలతో ఈఓ, పలువురు ఉద్యోగులపైన సస్పెన్షన్ వేటు పడిందన్నారు. అయితే గ్రామ పంచాయతీలో పనిచేస్తున్న వివిధ సిబ్బందికి ఐదు నెలల నుంచి జీతాలు చెల్లించలేదని, నాలుగు రోజులకోసారి విధులకు రాకుండా ధర్నా, నిరసనలు చేస్తున్న విషయం తెలిసిందేనని అన్నారు. ఐదు నెలల నుంచి వీరికి జీతాలు లేక కుటుంబ సభ్యుల సహా తీవ్ర ఇబ్బందులు పడుతున్నారని, వీరితో పాటు గ్రామ పంచాయతీ ప్రజలు కూడా తాగునీరు, పారిశుధ్యం వంటి అనేక సమస్యలతో ఇబ్బందులు ఎదుర్కొంటున్నట్లు మండిపడ్డారు. సకాలంలో వీరికి జీతాలు చెల్లిస్తే, విధులకు హాజరై ఉన్న సమస్యలు పరిష్కారం అవుతాయి కదా? ఎందుకు నిర్లక్ష్యం చేస్తున్నారని ప్రశ్నించారు. అలాగే అవినీతి ఆరోపణలపై ఆ అధికారులపై ఎలాంటి చర్యలు తీసుకున్నారో, అవినీతికి గురైన ఆ సొమ్ము రికవరీ చేశారో! అధికార కూటమి పాలకులు ప్రజలకు సమాధానం చెప్పాలని డిమాండ్ చేశారు. ఆ సొమ్మును రికవరీ చేసి పంచాయతీ సిబ్బందికి జీతాలు చెల్లించేలా చర్యలు తీసుకోవచ్చు కదా అని అన్నారు. ఇప్పటికైనా అధికార కూటమి నాయకులు స్పందించి గ్రామ పంచాయతీలో నెలకొన్న వివిధ సమస్యల పరిష్కారానికి కృషి చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో ఆప్ సభ్యులు గౌస్, రఫీ తదితరులు పాల్గొన్నారు.

## డీఎస్సీ అభ్యర్థులు బీసీ స్టడీ సర్కిల్ సద్వినియోగం చేసుకోండి

బద్వేలు, మే 10, ప్రభాతవార్త

వెనుకబడిన తరగతుల సంక్షేమశాఖ, సంచాలకులు విజయవాడ వారి ఆదేశాల మేరకు ఆంధ్ర ప్రదేశ్ బి.సి స్టడీ సర్కిల్ ,కడప నందు మెగా డి.యస్.సి పరీక్షల కొరకు ఆన్ లైన్ ద్వారా త్వరలో ఉచిత శిక్షణ ఇవ్వబడునని బద్వేల్ బీసీ సంక్షేమ శాఖ వసతి గృహం అధికారి ప్రసాద్ శనివారం ఒక ప్రకటనలో తెలిపారు. టెట్ (టీచర్ ఎలిజిబిలిటి టెస్ట్)పరీక్షలో అర్హత సాధించిన వారికి కడప జిల్లా వాసులకు మాత్రమే బి.సి మరియు ఈ బీసీ, యస్.సి యస్.టి కేటగిరీలకు చెందిన అభ్యర్థుల నుండి మెగా డి.యస్.సి పరీక్షల కొరకు మార్చి 10 వ తేదీ నుండి దరఖాస్తులు స్వీకరిస్తున్నట్లు తెలిపారు. మెగా డి.యస్.సి. ఆన్ లైన్ ఉచిత శిక్షణ కొరకు దరఖాస్తు చేయు వారు టెట్ (టీచర్ ఎలిజిబిలిటి టెస్ట్) పరీక్షలో అర్హత సాధించిన మార్కుల పత్రము, నేటివిటీ పత్రము, కుల ధృవీకరణ పత్రము, ఆధార్ కార్డు మరియు 2 పాస్ పోర్ట్ సైజ్ ఫోటోలు జతపరచి ఆంధ్రప్రదేశ్ బి.సి స్టడీ సర్కిల్ ఓల్డ్ రిమ్స్ గల బి.సి భవన్ రెండవ అంతస్తు. కడప కార్యాలయము నందు మీ దరఖాస్తులు అందజేయవలెను. మరిన్ని వివరాలకు కార్యాలయములో గాని ఫోన్ నెం.9849919221, 9966418572 నందు మరియు ఇ మెయిల్ బీ సి. డీ బీ సి డబ్ల్యు ఈ ఓ. వైఎస్ఆర్.22 జిమెయిల్ . కం ద్వారా సంప్రదించగలరని తెలియజేశారు.

## జవాన్ కు ఘన నివాళులు

ముద్దనూరు, మే 10, ప్రభాతవార్త:



భారత్,పాక్ మధ్య జరుగుతున్న యుద్ధంలో వీర మరణం పొందిన ఆంధ్రప్రదేశ్ కు చెందిన మరి ముఖ్యంగా మన రాయలసీమ బిడ్డ మురళీ నాయక్ కు శనివారం నాడు స్థానిక పట్టణంలోని వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ కార్యాలయ ఆవరణలో వైసీపీ మండల కన్వీనర్ శ్రీధర్ రెడ్డి చిత్రపటానికి పూలమాలవేసి ఘన నివాళులు అర్పించారు. సందర్భంగా మాట్లాడుతూ యుద్ధంలో వీరమరణం పొంది దేశంలో ఎంతోమందికి యువతకు ఆదర్శంగా నిలిచిన గొప్ప వ్యక్తి గా మురళీ నాయక్ నిలిచారు అని కొనియాడారు. ప్రస్తుతం పాకిస్తాన్ తో యుద్ధం చేస్తున్న భారత సైనికులకు దేశం మొత్తం అండగా నిలవాలి అన్నారు. ఈ కార్యక్రమంలో మాజీ ఉపసర్పంచ్ అగూడూరు రమేష్,రాజశేఖర్ రెడ్డి,శివరామి రెడ్డి,ప్రతాప్ ,రామంజనేయులు,వెంకట్ ఆర్ట్స్, విజయ్,తెలూరు రమణ,ప్రభాకర్, పాల్గొన్నారు.

## తల్లిదండ్రులు ప్రత్యక్ష దేవుళ్ళు

పీలేరు మే 10 ప్రభాతవార్త:



సమావేశంలో మాట్లాడుతున్న దృశ్యం

తల్లిదండ్రులే మనకు ప్రత్యక్ష దేవుళ్లు అని అంగన్వాడి టీచర్ నజీమున్నిసా అన్నారు ఆదివారం పట్టణంలోని అంగన్వాడి కేంద్రం4లో తల్లికి వందనం కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా విద్యార్థులచేత వారి తల్లులకు పాదపూజ చేయించారు తదుపరి బిడ్డ భవిష్యత్తు కోసం తల్లిపడే తపన కష్టాన్ని వివరించారు. ఈ కార్యక్రమంలో విద్యార్థులు, తల్లులు, ఎన్టీఆర్ కాలనీ ప్రజలు పాల్గొన్నారు.

## ఘనంగా తల్లికి వందనం

కలికిరి, మే 10, ప్రభాతవార్త:



ఐసీడీఎస్ ప్రాజెక్టు వాల్మీకిపురం కలికిరి మండలం మేడికుర్తి సెక్టార్ నడింపల్లి అంగన్‌వాడీ సెంటర్ నందు తల్లుల దినోత్సవం సందర్భంగా తల్లికి వందనం కార్యక్రమం నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమంలో భాగంగా పిల్లల చేత వారి వారి తల్లులకు పాదాభివందనం చేయించి వారికి తల్లుల ఆశీర్వాదాలు ఇవ్వడం జరిగింది. ఈ కార్యక్రమంలో ఐసీడీఎస్ సూపర్‌వైజర్ ఎస్.రెడ్డి, సర్తాజ్ అంగన్‌వాడీ కార్యకర్తలు నాగరత్న, సుమలత, గ్రామంలోని పిల్లలు మరియు తల్లులు పాల్గొన్నారు.

## వైభవంగా శని మహాత్మునికి మహా తైలాభిషేకం

పీలేరు మే 10 ప్రభాతవార్త :



హోమాలు చేస్తున్న వేదపండితులు

వాల్మీకిపురం పడమర పొలిమేర ధర్మపథంలో వెలసిన శ్రీ శనైశ్చర స్వామికి శని త్రయోదశి సందర్భంగా శనివారం వైభవంగా మహా తైలాభిషేకం జరిగింది. షిరిడి సాయి సాలిగ్రామ తిరునారాయణా ధార్మిక సేవా ట్రస్ట్ వ్యవస్థాపకులు, వేద పండితులు సాలిగ్రామ శ్రీనివాసాచార్యులచే శని మహాత్మునికి ఏకవార రుద్రాభిషేకం ,హరిద్ర కుంకుమ ,చందన, పాలాభిషేకం, విభూతి చూర్ణాభిషేకం మహా తైలాభిషేకం భక్తిశ్రద్ధలతో శాస్త్రోక్తంగా జరిగింది. .ఏలినాటి శని, వక్ర ,కంటక,జన్మ, అష్టమ అర్ధాష్టమశని ఇత్యాది దోషములు ఉన్న భక్తులు భక్తిశ్రద్ధలతో శనీశ్వర స్వామి అభిషేకాలు, పూజల్లో పాల్గొన్నారు. అలాగే శని మహాకాళ మృత్యుంజయ హోమం, శాంతిహోమాలు నిర్వహించారు. కార్యక్రమాల్లో కదిరి మాజీ ఎమ్మెల్యే, బిజెపి నాయకుడు పార్థసారథి, ట్రస్టు సభ్యులు పాల్గొన్నారు.

## డి.యస్.సి పరీక్షల కొరుకు ఆన్ లైన్ ద్వారా ఉచిత శిక్షణ,

మైదుకూరు, మే 10, ప్రభాతవార్త:

వెనుకబడిన తరగతుల సంక్షేమశాఖ,ఆదేశాల మేరకు ఆంధ్ర ప్రదేశ్ బి.సి స్టడీ సర్కిల్ ,కడప నందు మెగా డి.యస్.సి పరీక్షల కొరుకు ఆన్ లైన్ ద్వారా త్వరలో ఉచిత శిక్షణ ఇవ్వబడునని తెలియ జేసియున్నారు.టెట్ (టీచర్ ఎలిజిబిలిటి టెస్ట్)పరీక్షలో అర్హత సాధించిన వారికి కడప జిల్లా వాసులకు మాత్రమే బి.సి(బి.సి) మరియు ఈ.డబ్లు.ఎస్ (ఈ బి సి) యస్.సి యస్.టి కేటగిరీలకు చెందిన అభ్యర్థుల నుండి మెగా డి.యస్.సి (ఎస్.జి.టి ఎస్.ఏ) పరీక్షల కొరకు మార్చి 10 వ తేదీ నుండి దరఖాస్తులు స్వీకరిస్తున్నాము.మెగా డి.యస్.సి. ఆన్ లైన్ ఉచిత శిక్షణ కొరకు దరఖాస్తు చేయు వారు టెట్ (టీచర్ ఎలిజిబిలిటి టెస్ట్) పరీక్షలో అర్హత సాధించిన మార్కుల పత్రము, నేటివిటీ పత్రము, కుల ధృవీకరణ పత్రము,ఆధార్ కార్డు మరియు 2 పాస్ పోర్ట్ సైజ్ ఫోటోలు జతపరచి ఆంధ్రప్రదేశ్ బి.సి స్టడీ సర్కిల్ ఓల్డ్ రిమ్స్ గల బి.సి భవన్ రెండవ అంతస్తు. కడప కార్యాలయము నందు మీ దరఖాస్తులు అందజేయవలెను. మరిన్ని వివరాలకు నేరుగా కార్యాలయములో గాని. ఫోన్ నెం.9849919221, 9966418572 నందు మరియు ఇ మెయిల్ dbcweo.ysr.22 gmail.com ద్వార సంప్రదించగలరు వై.యస్.ఆర్ కడప జిల్లా ఆంధ్రప్రదేశ్ బి.సి స్టడీ సర్కిల్ సంచాలకులు డా రాజ్యలక్ష్మి.డి, గవర్నమెంట్ బీసీ హాస్టల్ వార్డెన్ నంద్యాలం పేట నాగ కుమార్, ప్రకటన ద్వారా తెలియజేశారు.

## మైనారిటి రుణాలకు దరఖాస్తులు

దువ్వూరు, మే 10, ప్రభాతవార్త:

మండలంలోని మైనారిటికి సంబంధించిన వారు సబ్సిడీ కింద రుణాలు పొందేందుకు దరఖాస్తు చేసుకోవాలని ఎంపీడీఓ రామకృష్ణ తెలిపారు. 2025, 2026 సంవత్సరానికి గాను రాష్ట్ర మైనారిటి కార్పొరేషన్ సబ్సిడీ రుణాలను 4 విడతలుగా అందజేస్తుందన్నారు. అందులో లక్ష రూపాయలకు సంబంధించి కిరాణా, చికెన్, మటన్ దుకాణాలు ఉంటాయన్నారు. రొండవ వాటిలో ఏసీ బ్యాటరీ, సర్వీసులు, ఇతర దుకానాలు వీటికి 3 లక్షలు అందజేస్తారణి అన్నారు. 3 వ విడతలో రవాణా రంగం, ఆటో మొబైల్ సర్వీసులు వీటికి 5 లక్షల రూపాయలు, 4 వ విడతలో ఆటో మొబైల్, జనరల్ మెడిసిన్ తదితర వాటికి 8 లక్షల రూపాయలు అందజేస్తారణి అన్నారు. వీటికి అన్నిటికి సబ్సిడీ ఉంటుందని, రుణాల మంజూరులో 33.3 శాతం మహిళలకు ఉంటుందన్నారు. ఈ నెల 25వ తేదీ లోగ ఆన్లైన్ ద్వారా దరఖాస్తు చేసుకొని వాటిని ఎంపీడీఓ కార్యాలయంలో అందజేయాలనీ కోరారు.

## దేశం బాగుండాలి.

వీరాపునాయునిపల్లి,మే10,ప్రబాతవార్త :

దేశాన్ని రక్షించే సైనికులు బాగుండాలి. దేశ ప్రధాని నరేంద్ర మోడీ చేపట్టిన ఆపరేషన్ సింధూర్ విజయవంతం కావాలని, మన శత్రుదేశం పాకిస్థాన్ మట్టి కరి పించాలని దృఢ నిశ్చయంతో ఉన్న ఇండియన్ ఆర్మీకి, దేశ ప్రజలను కంటికి రెప్పలా కాపాడే సైనికులు కు మనో ధైర్యాన్నిచ్చే విధంగా దేశ ప్రజలంతా మీతోనే ఉన్నారు అనే ఒక చక్కటి సందేశం పంపించడానికి భారతీయ జనతా పార్టీ ప్రతి దేవాలయంలో పూజలు నిర్వహించి సైనికులకు మనోస్థైర్యాన్ని కలిగించాలని చేపట్టిన కార్యక్రమం లో భాగంగ బీజేపీ మండల అధ్యక్షులు గంగినేని తులసినాయుడు అధ్వర్యంలో వీరపునాయునిపల్లి మండలంలో శ్రీ ఆంజనేయస్వామి దేవాలయం లో ఘనంగా పూజలు నిర్వహించడం జరిగింది..ఈ కార్యక్రమం లో బీజేపీ సీనియర్ నాయకులు నరేష్ నాయుడు, నరేంద్ర నాయుడు, వెంకటేష్, సాయిప్రతాప్ రెడ్డి, శ్రీను, భాస్కరరెడ్డి, బాషా, తదితరులు పాల్గొన్నారు.



దేవస్థానంలో పూజలు చేస్తున్న బీజేపీ నాయకులు

## సామూహిక సత్యనారాయణ స్వామి వ్రతం విజయవంతం చేయండి

బద్వేలు అర్బన్, మే 10, ప్రభాతవార్త



బద్వేలు పట్టణంలోని తెలుగులో కాలనీ అయ్యప్ప స్వామి దేవాల్నయ ఆవరణలో వెలసిన శ్రీ మహాలక్ష్మి సమేత అనంత పద్మనాభ స్వామి ఆలయంలో సోమవారం పౌర్ణమి సందర్భంగా సామూహిక సత్యనారాయణ కార్యక్రమం నిర్వహించనున్నట్లు శ్రీ వెంకటేశ్వర స్వామి చార్యులు తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఉదయం 9 గంటల నుంచి సత్యనారాయణ స్వామి వ్రతం వైభవంగా నిర్వహించడం జరుగుతుందని అన్నారు. మహావిష్ణువుకు ఎంతో ప్రీతికరమైన సత్యనారాయణ స్వామి వ్రతం నిర్వహించ్నడ లో ఎంతో విశిష్టత కలిగి ఉందన్నారు. పట్టణ ప్రాంత ప్రజలు ఈ కార్యక్రమంలో పాల్గొని స్వామివారి తీర్థ ప్రసాదాలను స్వీకరించవలసిందిగా ఆయన తెలిపారు.

## కలెక్టర్ ,ఎస్పీలను కలిసిన డిసిసి బ్యాంక్ చైర్మన్

బద్వేలు అర్బన్, మే 10 ప్రభాతవార్త

నూతనంగా బాధ్యతలు చేపట్టిన డిసిసి బ్యాంక్ చైర్మన్ మంచూరు సూర్యనారాయణ రెడ్డి శనివారం జిల్లా కలెక్టర్ చెరుకూరి శ్రీధర్, ఎస్పీ అశోక్ లను మర్యాదపూర్వకంగా కలిసి వారికి పూల బొకే అందజేసి శాలువా, పూలమాలలతో ఘనంగా సత్కరించారు. ఈ సందర్భంగా కలెక్టర్, ఎస్పీలు ముందుగా నూతనంగా ఎన్నికైన బ్యాంకు చైర్మన్ సూర్యనారాయణ రెడ్డి నీ వారు అభినందించారు. అలాగే బ్యాంక్ తరఫున ప్రజలకు మెరుగైన సేవలు అందించాలని సూచించారు. ఈ కార్యక్రమంలో ఆయన వెంట ప్రముఖ కాంట్రాక్టర్ అరవ శ్రీనివాసులు రెడ్డి తో పాటు పలువురు ఉన్నారు.





## ఉపాధి హామీ అధికారుల నిలువెత్తు నిర్లక్ష్యం

ఖాజీపేట, మే 10, ప్రభాతవార్త:

ఖాజీపేట గ్రామ పంచాయతీ పరిధిలో శుక్రవారం చెర్లోపల్లె గ్రామానికి చెందిన సుమారు 50 మంది కూలీలు కన్నెల వాగు చెరువు వద్ద ఉన్న కొండ ప్రాంతాల్లోకి ఉపాధి హామీ పని నిమిత్తం వెళ్లారు. కొన్ని ఆరోపణల దృష్ట్యా 'వార్త' ఉపాధి హామీ పని పనిని సందర్శించగా అధికారుల నిలువెత్తు నిర్లక్ష్యం బహిర్గతమైంది. ఖాజీపేట పంచాయతీలో ఉపాధి హామీ యందు అనేక అవకతవకలు జరుగుతున్నాయని ఫిర్యాదులు చాలా ఉన్నాయి. ఇలాంటి తరుణంలో ఎంతో జాగ్రత్తగా ఎలాంటి ఆరోపణలకు అస్కారం లేకుండా దగ్గరుండి పనులను పర్యవేక్షించాల్సిన అధికారుల ఆ వైపుకే వెళ్లకపోవడం గమనార్హం. ఏ గ్రూపులో ఎవరెవరు పనికి వచ్చారు తదితర విశయాలన్ని మేట్లకే వదిలేయడంతో పనికి రానివారిని సైతం వచ్చునట్లు చూపి నిధులను దారి మళ్లించడానికి ఆస్కారముంది. ఇక పనికి వచ్చిన వారిని ఫోటోలు తీసి అప్లోడ్ చేస్తున్నాం కదా అనే వాదన వస్తే ఒకరి స్థానంలో ఇంకొకరిని నిలబెట్టి ఫోటోలు తీస్తున్న సంఘటనలు కోకొల్లలు. ఇలాంటి ఘటనలు జరగకుండా చర్యలు తీసుకోవాల్సిన అధికారులు బాధ్యతారిహిత్యంగా వ్యవహరిస్తుండటం పలు అనుమానాలకు తెరతీస్తోంది. వారానికి మూడు సార్లు ఉపాధి హామీ పనుల తీరు తెన్నులను పరిశీలించాల్సిన అధికారులు మొక్కుబడిగా దగ్గరగా ఉన్న పంచాయతీల్లో చేస్తున్న పనులవద్దకు వెళ్లి పనులను తనిఖీలు చేస్తున్నట్లు ఫోటోలు దిగివాటిని అప్లోడ్ చేసి మమ అనిపిస్తున్నారు అనే ఆరోపణలు సైతం వస్తున్నాయి.

## జుట్టు సమస్యలకు కాకర !



**కాకరతో చేసిన వంటకాలు తినాలంటే అబ్బా.. చేదు అనుకోకుండా ఉండలేం. అయితే కాకరకాయ వల్ల మనకు ఆరోగ్య ప్రయోజనాలు ఎన్నో ఉన్నాయన్న విషయం తెలిసిందే. కాకర వల్ల కేవలం ఆరోగ్యానికే కాదు..**

మన కురుల అందానికీ ఎంతో మేలు జరుగుతుంది. కాకర రసం తరచూ పట్టించడం వల్ల జుట్టు రాలే సమస్య తగ్గుముఖం పడుతుంది. అలాగే కుదుళ్ల దృఢంగా, కురులు ఒత్తుగా తయార వుతాయి. అలాగే దీనిలో ఉండే కుదుళ్ల దృఢంగా, కురులు ఒత్తుగా తయారవు తాయి. అలాగే దీనిలో ఉండే యాంటీమైక్రోబియల్ గుణాల వల్ల చుండ్రు, తలలో వచ్చే ఇతర ఇన్ఫెక్షన్లు దరి చేరకుండా ఉంటాయి. ఈ ప్రయోజనాలను పొందాలంటే ఏం చేయాలో తెలుసుకుందాం..

**జుట్టు రాలే సమస్యకు...** ఈ రోజుల్లోనఎంతోమంది ఎదుర్కొనే సమస్య జుట్టు రాలిపోవడం. ఈ క్రమంలో కాకర రసాన్ని ఉపయోగిస్తే ఈ సమస్య నుంచి బయటపడచ్చు. దీనికోసం అరకప్పుకాకర రసాన్ని తీసుకొని దానిలో చెంచా కొబ్బరి నూనెను కలపాలి. ఈ మిశ్రమాన్ని జుట్టు మొత్తానికి పట్టించాలి. మాడుకు కూడా రాసి ఐదు నుంచి పది నిమిషాల పాటు మర్దన చేసుకోవాలి. ఆ తర్వాత ముప్ఫై నుంచి నలభై నిమిషాల పాటు ఆరనివ్వాలి. అనంతరం గోరువెచ్చని నీటితో తలస్నానం చేయాలి. ఈ మిశ్రమాన్ని వారంలో రెండుసార్లు అప్లై చేసుకోవడం ద్వారా జుట్టు రాలే సమస్య అదుపులోకి వస్తుంది.

**చివర్లు చిట్లితే...** మన ఉపయోగించే హెయిర్‌కేర్ ఉత్పత్తుల్లోని రసాయనాలు, బయట కాలుష్యం ప్రభావం కారణంగా జుట్టు చివర్లు చిట్లడం సాధారణ సమస్యగా మారిపోయింది. దీనిపై మనం తలస్నానం చేసే విధానం కూడా ప్రభావం చూపుతుంది. దీన్ని నివారించడానికి సరిపడినంత కాకరకాయ రసాన్ని తీసుకొని కురులకు పట్టించాలి. 40 నిమిషాల తర్వాత గోరువెచ్చని నీటితో శుభ్రం చేసుకోవాలి. ఇలా వారానికి రెండు సార్లు చొప్పున చేస్తే.. మూడు వారాల్లో మంచి ఫలితం కనిపిస్తుంది.



**చుండ్రు తగ్గించడానికి ....** కురుల విషయంలో తగినంత శ్రద్ధ వహించక పోవడం, పోషకాహారం తీసుకోక పోవడం, కాలుష్యం తదితర కారణాల వల్ల చుండ్రు సమస్య ఎదురవుతుంది. దీనికోసం కొద్దిగా జీలకర్ర తీసుకొని మెత్తటి పేస్ట్‌లా తయారుచేసుకోవాలి. దీన్ని కాకర రసంలో కలిపి దాన్ని మాడుకు అప్లై చేసుకోవాలి. కొంతసేపు ఆరనిచ్చి ఆ తర్వాత గోరువెచ్చని నీటితో శుభ్రం చేసుకోవాలి. ఇలా వారానికి రెండు నుంచి మూడుసార్లు చేయడం ద్వారా చుండ్రు సమస్య నుంచి విముక్తి కలుగుతుంది.

**తెల్లజుట్టు సమస్యకు...** వివిధ కారణాల వల్ల కొంతమందిలో కుదుళ్ల వద్ద మెలనిన్ ఉత్పత్తి ఆగిపోతుంది. ఫలితంగా చిన్నవయసులోనే జుట్టు తెల్లగా మారిపోతుంది. ఇలాంటి వారు తెల్ల వెంట్రుకలు కనపడకుండా చేయడానికి హెయిర్‌డైని వేసుకుంటూ ఉంటారు. వీటిలోని రసాయనాల వల్ల జుట్టు పాడయ్యే అవకాశం ఉంటుంది. ఇలా జరగకుండా ఉండాలంటే కాకరను ఉపయోగించడం మంచిది. దీనికోసం సరిపడినంత కాకర రసాన్ని తీసుకొని దాన్ని వెంట్రుకల కుదుళ్ల నుంచి చివరి దాకా పట్టించి గంట పాటు ఆరనివ్వాలి. ఆ తర్వాత చల్లటి నీటితో శుభ్రం చేసుకోవాలి. ఇలా క్రమం తప్పకుండా కొన్ని రోజులపాటు చేయడం వల్ల తెల్లజుట్టు తగ్గుముఖం పడుతుంది.

**పాడిబారిన జుట్టుకు..** కాకర రసం, పెరుగు అరకప్పు చొప్పున తీసుకోవాలి. వీటికి రెండు చెంచాల నిమ్మరసం జత చేసి బాగా కలుపుకోవాలి. ఈ మిశ్రమంలో కొంత భాగాన్ని మాడుకు పట్టించి కాసేపు మునివేళ్లతో మృదువుగా మర్దన చేయాలి. మిగిలిన భాగాన్ని వెంట్రుకలకు మొత్తం పట్టించి ముప్పై నిమిషాల పాటు అరనివ్వాలి. ఆ తర్వాత గోరువెచ్చని నీటితో కడిగేసుకోవాలి. ఇలా తరచూ చేస్తుంటే మంచి ఫలితం కనిపిస్తుంది.

## వృద్ధాప్యం రానివ్వని ఉల్లికాడలు

రోజూ వంటల్లో ఈ కాడల ను ఉపయోగించడం మంచిది. వీటిలోని విటమిన్లు, యాంటీ ఆక్సిడెంట్లు మన శరీరంలో వ్యాధినిరోదక శక్తిని పెంచి, సీజన్లలో వచ్చే అనారోగ్యాలను దరికి చేరనివ్వవు. అలాగే వీటిలోని యాంటీ ఈ బాక్టీరియల్,యాంటీ వైరల్ లక్షణాలు ఇన్ఫెక్షన్లకు గురికాకుండా పరిరక్షిస్తాయి. దగ్గు, జ్వరం ఉన్నప్పుడు ఈ కాడలతో చేసే సూప్ ఉపశమనాన్ని అందిస్తుంది.

# ప్రకృతి వ్యవసాయమే శిరోధార్యం



**సుండుపల్లి, మే 10, ప్రభాతవార్త:** మండల పరిధిలోని వెలుగు కార్యాలయంలో వ్యవసాయశాఖ, ప్రకృతి వ్యవసాయవిభాగం, డిఆర్‌డిపి విభాగంలోని వెలుగు సిబ్బందికీ కన్వెర్జన్సీ సమావేశం జరిగింది. ఇందులో మండలఅభివృద్ధి అధికారి సుధాకర్‌రెడ్డి పాల్గొని ప్రకృతి వ్యవసాయం చేయడం వలన రసాయన బారిన పడి నిస్సా రమైన భూమిని కాపాడు కోవచ్చునని, అలాగే మనందరి ఆరోగ్యం కాపాడు కోవచ్చునని, నేడు ప్రకృతి వ్యవసాయమే శిరోధార్యం అని వివరించారు. అనంతరం మండలవ్యవసాయఅధికారి మహబూబ్ బాషా మాట్లాడు తూ వెలుగు సిబ్బంది, వ్యవసాయశాఖ సిబ్బంది, ప్రకృతి వ్యవసాయసిబ్బంది అందరు కలిసి ఖరీఫ్ ప్రణాళిక భాగస్వామ్యం అయి పని చేయాలనీ కావున ప్రతి క్యాడర్ ఇంటింటికి తిరిగి రైతులు వేయు పంటలు బట్టి ప్రణాళిక లు తయారు చేయాలనీ తెలిపారు. పిమ్మట వెలుగు ఏపీఎం శ్రీనివాసులు మాట్లాడుతూ ప్రతి విఓప తమ విఓ పరిధిలో రైతులు వివరాలు కొరకు ప్రకృతి వ్యవసాయసిబ్బంది కీ సహకరించాలని వారు చేయవలిసిన విధులు గురించి వివరించారు. చివరగా మండలఇంచార్జి మాస్టర్ ట్రైనర్ రామాంజనేయులు మాట్లాడుతూ నేడు ఖరీఫ్ సీజన్లో పియండిఎస్ విధానంలో ఇరవై నుండి ముప్పై రకాలు నవ ధాన్యాలు భూమిలో వేయడం వలన భూమి సారవంతం అవ్వడమే గాక కలుపు నివారణ జరుగుతుందని ప్రతి విఓ పరిధిలో ప్రచారాలు, ర్యాలీలు నిర్వహించడం జరుగుతుందని వివరించారు. ఇందులో విహెచ్ఏలు, విఏఏలు, విఓఎలు, ప్రకృతి వ్యవసాయసిబ్బంది పాల్గొన్నారు.

# కాటమరాజు గుడి స్థలంకబ్జా



**సుండుపల్లి, మే 10, ప్రభాతవార్త:** మండల పరిధిలోని చెన్నం శెట్టిపల్లి దగ్గర పశువుల పండుగ జరుపుకొనుటకు గాను సుండుపల్లి గ్రామ పొలం సర్వే నెంబర్ 2103/4 లో 0.40 సెంట్ల విస్తీర్ణం గల భూమిని పూర్వకాలం నుండి చెన్నంశెట్టిపల్లి గ్రామ ప్రజలు అక్కడ సంక్రాంతి సంబరాలు ప్రతి ఏడాది జరుపుకుంటూ కాటమరాజు గుడి నిర్మించుకుని మరియు చిట్లకుప్ప వేసుకుని చాందని బండ్లు తిప్పుకుంటూ సంబరాలు జరుపుకునేవారని రాజంపేట అసెంబ్లీ మరియు పార్లమెంట్ నియోజకవర్గం జనసేనపార్టీ సీనియర్ నాయకులు రామ శ్రీనివాస్ తెలియజేశారు. కానీ ఇటీవల సదరు స్థలం నాదంటూ వ్యక్తి దౌర్జన్యంగా ఆక్రమించి అందులో ముళ్ళ కంచె వేసి గ్రామప్రజలకు సంక్రాంతి సంబరాలు జరుపుకొనుటకు చాలా ఇబ్బంది పెడుతున్నాడని, సదరు భూమి విషయమై విచారించి గ్రామ ప్రజలకు న్యాయం చేయవలసినదిగా రెవెన్యూ వారికి వినతిపత్రం సమర్పించామని ఆయన తెలియజేసారు.

# ఘనంగా ప్రారంభమైన బ్రహ్మోత్సవాలు



**కమలాపురం మే 10 ప్రభాతవార్త** మండలం రామాపురం పుణ్యక్షేత్రంలో శ్రీ మహాలక్ష్మి సమేత మోక్షనారాయణ స్వామి శ్రీ వల్లి దేవసేన సమేత ద్వికందర షణ్ముఖ సుబ్రమణ్య స్వామి శ్రీ సంజీవిని ములిక సహిత వీరాంజనేయ స్వామి వార్ల బ్రహ్మోత్సవాలు ఘనంగా ప్రారంభమయ్యాయి ఈ శనివారం నుండి గురువారంవరకు బ్రహ్మోత్సవాలు జరగనున్నాయి. మొదటి రోజులో భాగంగా గణపతి పూజతో ప్రారంభమయ్యాయి. సాయంత్రం ద్వాజరోహనం అగ్ని ప్రతిష్ట ఇద్దరు స్వామి వార్ల మాడ వీధుల ఊరేగింపు కార్యక్రమం జరగనుంది.ప్రతి రోజు అన్నదాన సేవ కార్యక్రమం జరుగుతుంది. భక్తులకుఎలాంటి ఇబ్బందులు కలగకుండా నిర్వాహకులు అన్ని ఏర్పాట్లు చేసారు.

# నేడు కళ్యాణ మహోత్సవం

**లక్కిరెడ్డిపల్లె, మే 10 ప్రభాతవార్త** మండలంలోని రాయచోటి వేంపల్లి రహదారి మార్గంలో వెలసిన మర్రిచెట్టు శ్రీ లక్ష్మీనరసింహస్వామి ఆలయంలో కళ్యాణ మహోత్సవము ను భక్తుల కోలహాలమ్ నడుమ అంగరంగ వైభవంగా నిర్వహింప తలపెట్టినట్లు ఆలయ కమిటీ నిర్వాహకులు తెలిపారు. కురునూతల అగ్రహారంకు చెందిన అర్చకులు వెంకటనారాయణ శాస్త్రి ఆధ్వర్యంలో కళ్యాణ మహోత్సవ కార్యక్రమం నిర్వహించనున్నట్లు తెలిపారు. మద్దిరేవుల గ్రామం మర్లవాండ్లపల్లికు చెందిన మార్ల రవీంద్రారెడ్డి కుటుంబ సభ్యులు స్వామివారికి కళ్యాణ కార్యక్రమాన్ని నిర్వహిస్తూ ఉండగా, భక్తాదులకు అన్న ప్రసాద వితరణ కార్యక్రమాన్ని మాజీ ఎంపీటీసీ మదన్ మోహన్ ఏర్పాటు చేస్తున్నట్లు తెలిపారు. స్వామివారి ఉత్సవ విగ్రహ మూర్తుల ఊరేగింపు రథం దిన్నెపాడు కు చెందిన వీరబల్లి లక్ష్మీరాజు, సురేంద్రరాజు ఏర్పాటు చేయనున్నట్లు తెలిపారు. కే . ఎస్ ఆర్.పల్లె మాజీ సర్పంచ్ దేవేంద్రరెడ్డి , రామపురం మండలం చెరువు ముందరపల్లెకు చెందిన చెన్న కృష్ణారెడ్డి లు కోలాట భజన, డీజే కార్యక్రమాలను నిర్వహింప తలపెట్టినట్లు తెలిపారు. రాత్రి సాసవల చిన్నమ్మ కథను మాజీ ఎంపీపీ ఉమాపతి రెడ్డి ఏర్పాటు చేస్తున్నట్లు తెలిపారు. భక్తులకు పెరుగు మజ్జిగ వితరణ బొజ్జ యోగీశ్వర్ రెడ్డి, ఊరేగింపు ప్రసాద వితరణ సాక్షి విలేకరి ముప్పాల నరసింహ రాజు, కదిరి నాగేంద్ర బాబులు చేస్తున్నట్లు వారు తెలిపారు. మంగళ వాయిద్యాలు దండేవాళ్లపల్లెకు చెందిన అచ్చుల ఫ్యాక్టరీ యజమాని దండే వెంకట్రమణ ఏర్పాటు చేస్తున్నట్లు తెలిపారు.ఆలయ ప్రాంగణంను విద్యుత్ దీపాలతో సర్వాంగ సుందరంగా అలంకరించారు. కళ్యాణ మహోత్సవ కార్యక్రమానికి మం డలంలోని ప్రజలు పాల్గొని స్వామివారి కృపకు పాత్రులు కాగలరని వారు కోరారు. ఈ కార్యక్రమంలో ఆలయ కమిటీ నిర్వాహకులు ప్రసాద్ యాదవ్, రామచంద్ర యాదవ్, శివ శంకర్ రెడ్డి, బాలసుబ్రమణ్యం,దండే వెంకట్రమణ, గంగరాజు, దండే వీరయ్య, మధు, శివయ్య, గంగాధర్ రాజు, రవీంద్ర, వెంకటేష్, ప్రభాకర్ రెడ్డి, గంగయ్య, భువనేశ్వర్ రెడ్డి, హెచ్ శ్రీనివాసులు, సభాపతి నాయుడు, నాగేంద్ర, రమణ, ఆంజనేయులు పాల్గొన్నారు.



# యుద్ధానికి సిద్ధంగా ఉన్నాం

**ప్రొద్దుటూరు, మే 10, ప్రభాతవార్త** భారత ప్రభుత్వం అనుమతిస్తే ఉగ్రవాదులతో యుద్ధం చేసేందుకు తాము సిద్ధంగా ఉన్నామని ప్రొద్దుటూరు మాజీ సైనికులు తెలిపారు. శనివారం స్థానిక టిడిపి కార్యాలయంలో విలేకరులతో మాట్లాడుతూ ఇటీవల పెహల్గాం ఉగ్రదాడిలో సామాన్య భారతీయ మహిళలకు పసుపు కుంకాలు దూరం చేయడం ప్రాణాలను తీయడం దుర్మార్గమైన చర్యగా వారు అభివర్ణించారు. దాయాది దేశం పాకిస్తాన్ కుటిల ప్రయత్నం చేస్తుందన్నారు. దాడికి దీటుగా భారత ప్రధాని భారత సైన్యం సమాధానం చెప్పిందన్నారు. ప్రభుత్వం అనుమతినిస్తే యుద్ధానికి వెళ్లేందుకు సిద్ధంగా ఉన్నామన్నారు. ఈ కార్యక్రమంలో మాజీ సైనికులు జయశంకర్, చంద్ర మోహన్ రెడ్డి, నారాయణస్వా మి, కృష్ణయ్య, నెల్సన్, విశ్వనాథ్, కొండారెడ్డి, మురళీమోహన్ రెడ్డి, నరసింహులు, హుస్సేన్, ఖాజాపీర్, పుల్లారెడ్డి, చంద్రశేఖర్, శంకర్ రెడ్డి, విజయ్, కే సురేష్ బాబు, నాగేంద్ర, సుమిత్ర, సుధాకర్, రాఘవయ్య, మల్లికార్జున పాల్గొన్నారు.

# కార్యకర్తల జోలికి వస్తే ఖబర్దార్

**తంబళ్లపల్లె మే 10 ప్రభాతవార్త ః** నా కుటుంబ సభ్యులు తెలుగుదేశం పార్టీ కార్యకర్తల జోలికి వస్తే సహించేది లేదని తంబళ్లపల్లె టిడిపి ఇంచార్జ్ దాసరిపల్లి జయచంద్ర రెడ్డి హెచ్చరించారు. శనివారం ఆయన గతవారం తంబళ్లపల్లెలో కత్తిపోట్లకు గురైన టిడిపి సీనియర్ నాయకుడు కృష్ణమూర్తి కుమారుడు గణేష్‌ను ఆయన స్వగృహంలో పరామర్శించారు. ఈ సందర్భంగా అతనిపై జరిగిన దాడి విషయాన్ని విచారించి ఆవేదన వ్యక్తం చేశారు. దాడి విషయంలో పోలీసులు స్పందించిన తీరు బాగాలేదని గణేష్ వివరించగా, కార్యకర్తలపై జరుగుతున్న దాడుల విషయాన్ని మంత్రి రాంప్రసాద్‌రెడ్డితో ఫోన్లో కూలంకషంగా వివరించారు. స్పందించి గణేష్‌ను ఓదార్చి నాతో పాటు జయచంద్రారెడ్డి తెలుగుదేశం పార్టీ అండగా ఉంటుందని హామీ ఇచ్చారు. తంబళ్లపల్లె నియోజకవర్గంలోని ఆరు మండలాలలో ప్రజా సమస్యల పరిష్కారానికి కృషి చేస్తున్నామని అధికార యంత్రాంగం సైతం అందుకు అనుగుణంగా సహకరించకపోతే తన దృష్టికి తేవాలని కార్యకర్తలను కోరారు. ఆయన వెంట మండల పార్టీ అధ్యక్షుడు రెడ్డప్పరెడ్డి, క్లస్టర్ ఇంచార్జ్ బేరి శ్రీనివాసులు, తరుగు శివారెడ్డి, మాజీ జెడ్పిటిసి రామచంద్ర, రామచంద్రారెడ్డి, ఆదిరెడ్డి, శివరాం, కేశవరెడ్డి, సోమశేఖర్, దండువారిపల్లి నరసింహులు, సుధాకర్ రెడ్డి, రామలింగారెడ్డి, సామి రెడ్డి, జగదీష్, రామాంజులు, శ్రీనివాసులు, మణి ,శివన్న, కార్యకర్తలు పాల్గొన్నారు.



# అనుమానాస్పద రీతిలో వ్యక్తి మృతి

## హత్యనా .... ఆత్మహత్య అన్న సందేహం

**పులివెందుల, మే 10,ప్రభాతవార్త:** పులివెందుల పట్టణంలోని పురుషోత్తం రెడ్డి కాలనీలో అనుమానాస్పద స్థితిలో ఉరి వేసుకొని పేయింట్ పని చూసుకొనే ప్రతాప్(30) మృతి చెందిన సంఘటన చోటు చేసుకుంది. వివరాలలోకి వెళితే పురుషోత్తం రెడ్డి కాలనీలో నివసిస్తున్న ప్రతాప్ పెయింట్ పని చేసుకుంటూ జీవనం సాగిస్తున్నాడు. ఇతనికి ధనలక్ష్మీ అనే భార్య, నాలుగు సంవత్సరాల కొడుకు ప్రవీణ్ ఉన్నాడు. శుక్రవారం రాత్రి ఉరి వేసుకొని చనిపోయినట్టు కుటుంబ సభ్యులు తెలిపారు. అయితే పోలీసులు పోస్టుమార్టం నిమిత్తం ప్రభుత్వ సర్వజన ఆసుపత్రికి తరలించారు. అయితే ప్రతాప్ మృతదేహానికి ఉన్నట్లు గాయాలు కూడా ఉన్నట్లు సమాచారం. దీనితో ఇది ఆత్మహత్యనా లేక హత్యనా అన్న అనుమానాలు వ్యక్తం అవుతున్నాయి. అయితే ఏదేమైనాప్పటికీ ఈ సంఘటనపై పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు ప్రారంభించారు. పోలీసులు దర్యాప్తు చేసి ఇది హత్యనా ఆత్మహత్యనా అని నిగ్గు తేల్చాల్సి ఉంది.



# అందుల ఆశ్రమంలో అన్నదానం



**పులివెందుల, మే 10, ప్రభాతవార్త:** పట్టణంలోని అందుల ఆశ్రమంలో అన్నదాన కార్యక్రమం నిర్వహించారు. గుంట కృష్ణ కుమార్ (కిట్టు) తండ్రి విశ్రాంతి ఉపాధ్యాయుడు గుంట వెంకటసుబ్బయ్య నాలుగో వర్ధంతి సందర్భంగా శనివారం అందులో ఆశ్రమంలో అన్నదానం నిర్వహించారు. తన తండ్రి కూడా సామాజిక సేవ చేసుకుంటూ ఉపాధ్యాయ వృత్తిలో మంచి గుర్తింపు తెచ్చుకున్నారు. ఆయన ఆశయాలకు అనుగుణంగా అన్నదాన కార్యక్రమం చేయడం జరిగిందని ఆయన కుమారుడు పేర్కొన్నారు. కార్యక్రమంలో కుటుంబ సభ్యులు గుంట విజయమ్మ, గుంట మధుసూదన్, కుటుంబ సభ్యులు ఉన్నారు.

# బ్రహ్మోత్సవాలకు తరలి రండి

**రామసముద్రం. మే 10 ప్రభాతవార్త** మండలంలోని కుదురుచీమనపల్లి గ్రామం లో 10నుండి 15వ తేదీ గురువారం వరకు శ్రీ రుక్మిణి సత్యభామ సమేత శ్రీ వేణుగోపాల స్వామి వారి వార్షిక బ్రహ్మోత్సవాలు అత్యంత వైభవంగా నిర్వహిస్తున్నట్లు గ్రామ పెద్దలు, గ్రామస్తులు తెలిపారు. 14వ తేదీ బుధవారం రాత్రి శ్రీ రుక్మిణి సత్యభామ శ్రీ వేణుగోపాల స్వామి వారి కల్యాణోత్సవం.12 న సోమవారం మధ్యాహ్నం అన్నదాన కార్యక్రమం,ఉట్లోత్సవం , రాత్రి తొమ్మిది గంటలకు ఆలయం వద్ద పెద్ద ఎత్తున సాంస్కృతిక కార్యక్రమాలను నిర్వహిస్తున్నట్లు తెలిపారు. ఈ బ్రహ్మోత్సవాల్లో మండలంలోని ప్రతి ఒక్కరు విచ్చేసి స్వామివారిని దర్శించి స్వామివారి కృపకు పాత్రులు కాగలరని గ్రామస్తులు కార్య నిర్వహకులు తెలిపారు. అలాగే 20 రాత్రి 9గంటలనుండి గంగమ్మ తల్లి ఊరేగింపు నిర్వహించడం జరుగుతుందన్నారు.

# సీఎంకు పాస్టర్లంత రుణపడి ఉంటాం

**పులివెందుల, మే 10, ప్రభాతవార్త:** ముఖ్యమంత్రి నారా చంద్రబాబు రాష్ట్రంలోని పాస్టర్లకు ఏడు నెలల గౌరవ వేతనం విడుదల చేసినందులకు తెలుగుదేశం పార్టీ క్రిస్టియన్ రాష్ట్ర అధ్యక్షులు ఈటె స్వామిదాసు కృతజ్ఞతలు తెలిపారు. స్థానిక తెదేపా కార్యాలయంలో ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో క్రిస్టియన్ సెల్ రాష్ట్ర అధ్యక్షులు ఈటె స్వామిదాస్ మాట్లాడుతూ తెలుగుదేశం పార్టీ ఎల్లప్పుడు క్రైస్తవులకు అండగా ఉంటుందని, తెలుగుదేశం పార్టీ అధికారంలో ఉంటేనే క్రైస్తవులు బాగుపడతారన్నారు. గత సంవత్సరం జూలై నుండి నవంబర్ వరకు అందాల్సిన 7 నెలల గౌరవ వేతనాన్ని పాస్టర్ల అకౌంట్ లోకి ఒక్కొక్కరికి 35 వేలు జమ చేయడం జరిగిందన్నారు. అనంతరం పాస్టర్లు మాట్లాడుతూ తెలుగుదేశం పార్టీ రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు పాస్టర్ల ఏడు నెలల గౌరవ వేతనాన్ని విడుదల చేసి నందుల కు ఆయనకు రుణపడి ఉంటామని పాస్టర్ డేవిడ్ రాజు, పాస్టర్ జె కృపరాజ్, పాస్టర్ సెక్రటరీ దేవరాజు లు తెలియజేశారు. సీఎం చంద్రబాబు కోసం ప్రార్ధన లు చేస్తామని చెప్పారు. ఈ కార్యక్రమంలో వేంపల్లి మండల పరిశీలకుడు అజ్జుగుట్టు రఘునాథరెడ్డి, లింగాల మండల టీడీపీ అధ్యక్షుడు విశ్వనాథరెడ్డి, పాస్టర్లు తదితరులు పాల్గొన్నారు.


మాట్లాడుతున్న క్రిస్టియన్ రాష్ట్ర అధ్యక్షులు ఈటె స్వామిదాసు

# రోడ్డు భద్రత నియమాలు పాటించండి

**తంబళ్లపల్లె మే 10 ప్రభాతవార్త ః** వాహనదారులు రోడ్డు భద్రత నియమ నిబంధనలు కచ్చితంగా పాటించాలని ఎస్సై నజీర్ భాష సూచించారు. శనివారం ఆయన ఎస్సై లోకేష్ రెడ్డి ఆదేశాల మేరకు తంబళ్లపల్లె, మదనపల్లి ప్రధాన రహదారిలో వాహనాల తనిఖీ చేపట్టారు. ఈ సందర్భంగా పలు వాహనాల రికార్డులు పరిశీలించి రికార్డులు లేని రోడ్డు భద్రత నియమాలు పాటించని వారిపై జరిమానా విధించారు. ఈ సందర్భంగా ఆయన వాహనదారులతో మద్యం సేవించి వాహనాలు నడపరాదని, హెల్మెట్ లేని ప్రయాణం ప్రాణాంతకమని, వాహన లైసెన్స్, రికార్డులు సక్రమంగా కలిగి ఉండాలని లేకపోతే వాహనాలు సీజ్ చేసి కేసులు నమోదుతో పాటు జరిమానా విధించడం జరుగుతుందని హెచ్చరించారు. ఆయన వెంట పోలీస్ సిబ్బంది లక్ష్మినారాయణ, రాఘవేంద్ర, మణికంతలు ఉన్నారు.



# వీర జవాన్‌కి నివాళులు అర్పించిన వైసీపీ


జవాన్‌కు నివాళులర్పి స్తున్న వైసిపి నాయకులు మరియు కార్యకర్తలు

**పులివెందుల, మే 10, ప్రభాతవార్త:** పాకిస్థాన్‌తో జరుగుతున్న ఆపరేషన్ సింధూర్‌లో ప్రాణాలర్పించి అమరుడైన మన తెలుగు జాతి ముద్దుబిడ్డ వీర జవాన్ మురళి నాయక్‌కి వైసీపీ మునిసిపల్ ఇంచార్జి వైయస్ మనోహర్ రెడ్డి ఆధ్వర్యంలో ఘన నివాళులు అర్పించారు. పట్టణంలోని పాత ఎమ్మెల్యే కార్యాలయం నందు జవాన్ కు నివాళులు కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా వైయస్ మనోహర్ రెడ్డి మాట్లాడుతూ ఈ సమయం లో ప్రతి ఒక్కరము భారత సైన్యానికి మద్దతు గా నిలవాలని, ప్రాణాలు కోల్పోయిన వీర జవాన్ల కుటుంబాలకు ప్రగాఢ సానుభూతి, సంతాపం తెలియచేసారు. ఈ కార్యక్రమంలో మునిసిపల్ ఛైర్మెన్ వరప్రసాద్, మార్కెట్ యార్డు మాజీ ఛైర్మెన్ చిన్నప్ప, మాజీ రాష్ట్ర డైరెక్టర్ హాల్ గంగాధర్ రెడ్డి, నూర్ భాషా సంఘం నాయకులు ఓతూరు రసూల్ , పట్టణ ఉపాధ్యక్షుడు పార్నపల్లి కిషోర్, రాష్ట్ర బూత్ కమిటీ నాయకులు చంద్రమోళి, సీనియర్ నాయకులు కోడి రమణ, యార్వ వెంకట సుబ్బయ్య, కనక గంగాధర్ , చలపతి కౌన్సిలర్లు గండి రాము, ఖాదర్, బొగ్గిటీ పురుషోత్తం, పద్మనాభం రెడ్డి, విజయ భాస్కర్ రెడ్డి, కో ఆప్షన్ చంద్రమోళి, విద్యార్థి సంఘం నాయకులు జస్వంత్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# 14న దొనకొండ గంగాభవానీ అమ్మవారి తిరుణాల

**గాలివీడు, మే 10(ప్రభాతవార్త):** మండలంలోని అరవీడు గ్రామం రెడ్డివారిపల్లె, కసిరెడ్డిగారిపల్లె సమీపంలో పవిత్ర కుషావతీ నదీతీరాన వెలసిన శ్రీ దొనకొండ గంగాభవానీ అమ్మవారి తిరుణాల మహోత్సవం ఈ నెల 14, 15వ తేదీల్లో అత్యంత వైభవంగా జరపబడునని నిర్వాహకులు తెలిపారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ 14వ తేదీ బుధవారం కుర్మయ్యగారిపల్లె నుండి వీరతాళ్ల పెట్టెలతో పూజారులు, భక్తులు అమ్మవారి ఆలయం వద్దకు చేరుకుని సిద్దలకూడు నైవేద్యంతో తిరుణాల మహోత్సవానికి అంకురార్పణ గావిస్తారు. అమ్మవారికి ప్రత్యేక అలంకరణలు, విశేష పూజలతో నిండు తిరుణాలగా మారుతుంది. 15 వ తేదీ గురువారం ఉదయం స్త్రీలు బోనాల రూపంలో మొక్కులు చెల్లించు కోగా, అసాదుని కథతో తిరుణాల మహోత్సవానికి ముగింపు పలుకుతారు. జాతరలో చెక్కభజనలు, బాణసంచా, డప్పు వాయిద్యాల మధ్య చాందినీబండ్లు గ్రామోత్సవం ఆకర్షణగా నిలవనున్నాయి.



# డీఎస్సీ ఉచిత శిక్షణను సద్వినియోగం చేసుకోవాలి

**పులివెందుల, మే 10, ప్రభాతవార్త :** వెనకబడిన తరగతుల సంక్షేమ శాఖ సంచాలకుల విజయవాడ వారి ఆదేశాల మేరకు ఆంధ్రప్రదేశ్ బీసీ స్టడీ సర్కిల్ కడపలో మెగా డీఎస్సీ పరీక్షల కొరకు ఆన్లైన్ ద్వారా ఇస్తున్న ఉచిత శిక్షణను నిరుద్యోగ యువతీ యువకులు సద్వినియోగం చేసుకోవాలని పులివెందుల వసతి గృహ వార్డెన్ శైలజ కోరారు. శనివారం ఉచిత శిక్షణ గురించి ప్రకటన విడుదల చేసారు. జిల్లా సంచాలకులు రాజ్యలక్ష్మి ఆదేశాల మేరకు ఉచిత శిక్షణ శిక్షణకు ఈ నెల 10 నుండి దరఖాస్తులు స్వీకరించబడతాయి అన్నారు. ఆన్లైన్ ఉచిత శిక్షణకు దరఖా చేసుకునేవారు పరీక్షలో అర్హత సాధించిన మార్కుల పత్రం కుల ధృవీకరణ పత్రం ఆధార్ కార్డు రెండు పాస్పోర్ట్ సైజ్ ఫోటోలు జతపరిచి ఓల్డ్ రిమ్స్ గల బీసీ భవన్ నందు దరఖాస్తు ఫారాలు అందజేయాలన్నారు. ఎస్సీ ఎస్టీ బీసీ ఎవరైనా కూడా దరఖాస్తు చేసుకోవచ్చన్నారు మరిన్ని వివరాలకు 9849919221, 9966418572 సంప్రదించాలని ఆమె తెలిపారు.

# విశ్వంలో అకౌంటింగ్ పై ఒక రోజు సెమినార్



**కురబలకోట మే 10 ప్రభాతవార్త** అంగల్లు సమీపంలోని విశ్వం ఇంజినీరింగ్ కళాశాలలోన ఎంబిఏ డిపార్ట్మెంట్ ఆధ్వర్యంలో "అకౌంటింగ్" అనే అంశంపై ఒక దిన సెమినార్‌ని ఎంబిఏ మొదటి సంవత్సరం విద్యార్థులకు శుక్రవారం నాడు నిర్వహించారు అని కళాశాల ప్రిన్సిపాల్ డా. డి. రమణా రెడ్డి తెలిపారు ఈ సెమినార్‌లో విద్యార్థులు వివిధ అకౌంటింగ్ సంబంధిత అంశాలపై పేపర్ ప్రెజెంటేషన్లు సమర్పించారు. ముఖ్యంగా ఫైనాన్షియల్ అకౌంటింగ్, మేనేజీరియల్ అకౌంటింగ్, కాస్ట్ అకౌంటింగ్, ఇంటర్నేషనల్ అకౌంటింగ్ ప్రమాణాలు, డిజిటల్ అకౌంటింగ్ టూల్స్ వంటి అంశాలపై విద్యార్థులు తమ పరిశోధనాత్మక ప్రణాళికలను వివరించారు. విద్యార్థుల ప్రెజెంటేషన్లు వాటి విషయావగాహన, విశ్లేషణాత్మక ధోరణి, మరియు ప్రముఖ వ్యాపార సందర్భాలకు అన్వయించే రీతిలో ఉండటం ఈ కార్యక్రమానికి ప్రత్యేక ఆకర్షణగా నిలిచింది. విద్యార్థుల్లో సాఫ్ట్ స్కిల్స్, అధిక స్థాయి ఆలోచన శైలి, మరియు ప్రాక్టికల్ విజన్ ను ప్రోత్సహించేలా సెమినార్ సాగింది. ఈ సందర్భంగా కళాశాల ప్రిన్సిపాల్ డా. డి. రమణా రెడ్డి మాట్లాడుతూ, "అకౌంటింగ్ అనేది ప్రతి మేనేజ్‌మెంట్ విద్యార్థికి మూలాధారం. విద్యార్థులు పుస్తకాల దాటి ప్రాక్టికల్ పరిజ్ఞానం వైపు అడుగులు వేయడం అభినందనీయం" అని అన్నారు. ఈ కార్యక్రమంలో కళాశాల ప్రిన్సిపాల్ డా. డి.రమణారెడ్డి, ఎంబీఏ హెచ్ఓడి డా. జి.ఎల్. మీనాజ్, ఎంబీఏ అధ్యాపకులు, ఎంబీఏ విద్యార్థులు పాల్గొన్నారు

# ఉరుములు మెరుపులతో కూడిన భారీ వర్షం

**రామసముద్రం మే 10 ప్రభాతవార్త** మండలంలో ఉరుములు మెరుపులతో రాత్రి భారీ వర్షం కురిసింది. టమోటా కొత్తిమీరి, కోసు, మామిడి పంటలకు తీవ్ర నష్టం. అసలే టమోట పంటకు గిట్టుబాటు ధర లేదు ఈ అకాల వర్షం తో టమోటా పంట తీవ్రంగా నష్టం వాటిల్లింది అలాగే మేజర్ పంచాయతీ చెంబకూరు సమీపంలో గాలి వాన బీబత్సం. ఈదురు గాలులతో కూడిన వర్షం పడడమే కాకుండా భారీ ఉరుములు మెరుపులు సంభవించింది.రైతులకు ఈ వర్షంతో తీవ్ర నష్టం.

# ఎడ్యుకేషనల్ కమిషనర్‌కు వినతి

**రాయచోటి మే 10 ప్రభాతవార్త** మంగళగిరిలో శనివారం కమీషనర్ ఆఫ్ స్కూల్ ఎడ్యుకేషన్ విజయ రామరాజు ఆధ్వర్యంలో నిర్వహించిన సమావేశం లో రేషనలైజేషన్‌కు కటాఫ్ తేది ఏప్రిల్ నెల వరకు తీసుకోవాలని గత ఏప్రిల్ నెలలో డ్రాప్ ఔట్స్ ను చేర్పించడం వలన విద్యార్థులు రోల్ పెరిగిన పాఠశాలలకు ఎక్కువ పోస్టులు మంజూరు అవుతాయని , ఉన్నత పాఠశాలలో ఉపాధ్యాయ విద్యార్థి నిష్పత్తి 1:40 గా తీసుకోవాలని, గత మార్చి నెల లో 10 వ తరగతి పరీక్షలు నిర్వహణ నిధులు మంజూరు చేయాలని వినతి పత్రం సమర్పించినట్లు నోబుల్ టీచర్స్ అసోసియేషన్ రాష్ట్ర అధ్యక్ష ప్రధాన కార్యదర్శులు కొండూరు శ్రీనివాసరాజు, బొనిగల హైమారావులు తెలిపారు.



# ఘనంగా మదర్స్ డే వేడుకలు



**సుండుపల్లి, మే10, ప్రభాతవార్త:** మండల పరిధిలోని తిమ్మసముద్రం గ్రామం వడ్లపల్లి అంగన్వాడీ కేంద్రం నందు మదర్స్ డే జరిపారు. ఈ కార్యక్రమంలో పిల్లలకు ఆశీర్వాదాలు మెండుగా నిండుగా ఉండాలని తల్లులందరు పిల్లలను దీవించారు. ఈ కార్యక్రమంలో అంగన్వాడీ టీచర్ మాట్లాడుతూ ప్రతి సంవత్సరం ఈ కార్యక్రమాన్ని జరుపుకుంటామని తెలిపారు.తల్లిదండ్రులను పిల్లలు బాగా చూసుకోవాలని తెలియజేసింది.ఈ కార్యక్రమంలో అంగన్వాడీ టీచర్ కొండమ్మ, అంగన్వాడీ ఆయా సువర్ణ,అలాగే గూగుట్టపల్లి అంగన్వాడీ టీచర్ రెడ్డమ్మ,ఆశా వర్కర్ సుభాషిణి, తల్లిదండ్రులు,పిల్లలు పాల్గొన్నారు.

# ఇంటిగ్రేటెడ్ హాస్టల్ వార్డెన్‌కు ఉత్తమ అవార్డు

**బ్రహ్మంగారిమఠం మే10, ప్రభాతవార్త:** మండల కేంద్రంలోని ఇంటిగ్రేటెడ్ హాస్టల్ వార్డెన్ బి.మునెయ్యకు ఉత్తమ అవార్డు ను విజయవాడలోని తుమ్మలపల్లె కళాక్షేత్రంలో సాంఘీక సంక్షేమ శాఖా మంత్రి డోలా వీరాంజనేయులు చేతులమీదుగా అందుకున్నారు.బీసీ సాంఘీక సంక్షేమ హాస్టల్ నిర్వహణ,అక్కడ చదువుతున్న విద్యార్థులకు మంచి ఫలితాలు రావడంతో ఉత్తమ అవార్డును వారికి అందుకున్నారు. ఇదే క్రమంలో ఈ సాంఘీక సంక్షేమ హాస్టల్లో చదువుకుంటూ ఇటీవల విడుదలైన పదో తరగతి పరీక్షా ఫలితాలలో 600కు 584 మార్కులు సాధించిన విద్యార్థి వెంకటసిద్దార్థను కూడా మంత్రి సన్మానించారు. ఈ సందర్భంగా మునెయ్య మాట్లాడుతూ బ్రహ్మంగారి మఠం సాంఘిక సంక్షేమ హాస్టల్ లో చదువుకునే విద్యార్థులు, పలు జిల్లాల నుంచి కొన్ని ప్రాంతాల నుంచి వివిధ గ్రామాల నుంచి పేద మధ్యతరగతి హాస్టల్లో చేరుతున్నారని వారందరూ కూడా క్రమశిక్షణతో చదువుకుంటూ మంచి ఫలితాలు తీసుకొస్తామని వారు తెలిపారు.



# మెగా డియస్‌సి పరీక్షలకు అన్‌లైన్‌లో ఉచిత శిక్షణ

**బ్రహ్మంగారిమఠం మే10, ప్రభాతవార్త:** వెనుకబడిన తరగతుల సంక్షేమశాఖ,సంచాలకులు విజయవాడ వారి ఆదేశాల మేరకు మెగా డి.యస్.సి పరీక్షల కొరుకు ఆన్ లైన్ ద్వారా త్వరలో ఉచిత శిక్షణ ఇవ్వబడునని ఆంధ్ర ప్రదేశ్ బి సి స్టడీ సర్కిల్ సంచాలకులు డా: రాజ్యలక్ష్మి తెలిపారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ టెట్ (టీచర్ ఎలిజిబిలిటి టెస్ట్)పరీక్షల్లో అర్హత సాధించిన వారికి కడప జిల్లా వాసులకు మాత్రమే బి.సి(B.C) మరియు EWS (EBC) యస్.సి యస్.టి కేటగిరీలకు చెందిన అభ్యర్థుల నుండి మెగా డి.యస్.సి (S.G.T S.A) పరీక్షల కొరకు మార్చి 10 వ తేదీ నుండి దరఖాస్తులు స్వీకరిస్తున్నాము. మెగా డి.యస్.సి. ఆన్ లైన్ ఉచిత శిక్షణ కొరకు దరఖాస్తు చేయు వారు టెట్ (టీచర్ ఎలిజిబిలిటి టెస్ట్) పరీక్షలో అర్హత సాధించిన మార్కుల పత్రము, నేటివిటీ పత్రము, కుల ధృవీకరణ పత్రము,ఆధార్ కార్డు మరియు 2 పాస్ పోర్ట్ సైజ్ ఫోటోలు జతపరచి ఆంధ్రప్రదేశ్ బి.సి స్టడీ సర్కిల్ ఓల్డ్ రిమ్స్ గల బి.సి భవన్ రెండవ అంతస్తు. కడప కార్యాలయము నందు మీ దరఖాస్తులు అందజేయవలెను. మరిన్ని వివరాలకు నేరుగా కార్యాలయములో గాని. ఫోన్ నెం.9849919221, 9966418572 నందు మరియు ఇ మెయిల్ dbcweo.ysr.22 gmail.com ద్వార సంప్రదించగలరు.

# ఆపరేషన్ సింధూర్ విజయవంతం కావాలని పూజలు

**మదనపల్లె మే 10 ప్రభాతవార్త** పాకిస్తాన్ సైన్యాన్ని అంతం చేసే శక్తి భారత సైనికులకు ప్రసాదించాలని మదనపల్లి బిజెపి పార్టీ నేతలు శ్రీ వరాల ఆంజనేయ స్వామికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. పహల్గామ్ ఉగ్రవాదుల దాడికి ప్రతి చర్యగా భారత ప్రభుత్వం చేపట్టిన ఆపరేషన్ సింధూర్ విజయవంతం కావాలని కోరుతూ బిజెపి ఆధ్వర్యంలో శనివారం శ్రీ వరాల ఆంజనేయ స్వామికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ పూజల్లో బిజెపి రాజంపేట పార్లమెంట్ జిల్లా ప్రధాన కార్యదర్శిలు ఎల్లంపల్లి ప్రశాంత్,ఆకుల కృష్ణమూర్తి, బిజెపి నాయకులు బర్నేపల్లి రవికుమార్, పూల నాగరాజు,కోసూరి భవాని, మదనపల్లి పట్టణ అధ్యక్షులు మఠం కిరణ్ నాగరాజు,ఆర్ఎంపి అఖిల్, మదనపల్లి రూరల్ అధ్యక్షులు వెంకటరమణా రెడ్డి,వంశీ కార్యకర్తలు పాల్గొన్నారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ పాక్ ముష్కరులను మట్టుపెట్టే శక్తి, మనోధైర్యం భారత సైనికులకు ప్రసాదించాలని స్వామి వారిని వేడుకొన్నట్లు పేర్కొన్నారు. ఆ భగవంతుడి ఆశీస్సులతో ఆపరేషన్ సింధూర్ అద్వితీయ విజయం సాధిస్తుందని ఆకాంక్షించారు.



# 20న జరిగే దేశవ్యాప్త సార్వత్రిక సమ్మెను జయప్రదం చేయండి

**మదనపల్లి మే 10 ప్రభాతవార్త** ఈనెల 20న జరిగే దేశవ్యాప్త సార్వత్రిక సమ్మె ను జయప్రదం చెయ్యాలని రాష్ట్ర వ్యవసాయ కార్మిక సంఘం ఉపాధ్యక్షులు శ్రీనివాసులు కోరారు. సిఐటియు, వ్యవసాయ కార్మిక సంఘం, రైతు సంఘం, కౌలు రైతు సంఘాల ఆధ్వర్యంలో సన్నాహక సమావేశం ఎన్.జి.ఓ కార్యాలయంలో జరిగింది. శ్రీనివాసులు మాట్లాడుతూ కేంద్రంలోని నరేంద్ర మోడీ ప్రభుత్వం కరోనా సమయంలో చర్చ లేకుండా తీసుకువచ్చిన కార్మిక వ్యతిరేక నాలుగు లేబర్ కోడ్లను అమలుకై చేస్తున్న తీవ్ర ప్రయత్నాలను అడ్డుకునేందుకు భారత దేశంలోని యావత్ కార్మికవర్గం మే 20వ తేదిన సమ్మె చేయడం ద్వారా అడ్డుకోవాలని పిలుపునిచ్చారు. 13 కేంద్ర కార్మిక సంఘాల ఆధ్వర్యంలో జరిగే ఈ సార్వత్రిక సమ్మె ఏ రంగంలో పనిచేసే కార్మికులకైనా కనీస వేతనం ధరలకు అనుగుణంగా 26 వేలు చెల్లించాలని డిమాండ్ చేస్తుందని తెలిపారు. కార్మిక చట్టాలు బలంగా ఉన్నప్పుడు కూడా కార్మికులకు అరకొరగా మాత్రమే అమలు జరిగేవని, ఇప్పుడు 44 కార్మిక చట్టాలను రద్దు చేసిన తర్వాత భారతీయ కార్మికులు బానిసల కంటే దారుణమైన పరిస్థితుల్లోకి నెట్టబడతారని హెచ్చరించారు. హైర్ అండ్ ఫైర్, ఫిక్సిడ్ టర్మ్ ఎంప్లాయ్మెంట్, ఆప్రెంటీస్ విధానాల ద్వారా కార్మికుల శ్రమను కార్పొరేట్ యాజమాన్యాలకు దోచి పెట్టేందుకే మోడీ ప్రభుత్వం నాలుగు లేబర్ కోడ్ లు తీసుకువచ్చిందని గుర్తు చేశారు. చట్టాన్ని ఉల్లంఘించే యాజమాన్యాలపై విధించే శిక్షలను తొలగించి, రాజ్యాంగబద్ధంగా పోరాడే కార్మికులపై క్రిమినల్ చర్యలు తీసుకునేలా చట్టాలను మార్పులు చేయడాన్నీ కార్పొరేట్ పెట్టుబడిదారుల లాభల కోసమేనని విమర్శించారు. పెట్టుబడిదారి ఆర్థిక సంక్షోభాన్ని సామాన్య ప్రజలపై, కార్మికులపై బలవంతంగా రుద్దేందుకు మోడీ ప్రభుత్వం చేస్తున్న ప్రయత్నాలను మే 20 సమ్మెలో కార్మికులు సంఘాలతో నిమిత్తం లేకుండా భారీగా పాల్గొనడం ద్వారా తిప్పికొట్టాలని పిలుపునిచ్చారు. సీఐటీయూ జిల్లా కార్యదర్శి పి.రాజేశ్వరి, నాయకులు మధురవాణి, కృష్ణమూర్తి, ఐద్వా నాయకురాలు భాగ్యమ్మ తదితరులు మాట్లాడుతూ లేబర్ కోడ్ రద్దు చేయడం, ఇండియన్ లేబర్ ప్రైవేటీకరణను నిలిపివేయడం, ఇండియన్ లేబర్ కాన్ఫరెన్స్ ద్వారా క్రమం తప్పకుండా సంప్రదింపులు జరపడం, నెలవారీ కనీస వేతనం రూ. 26,000, ఉద్యోగుల పెన్షన్ పథకం కింద నెలవారీ పెన్షన్ రూ. 9,000 అందించడం సహా పలు సమస్యలు పరిష్కరించాలని డిమాండ్ చేశారు. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల నుంచి వచ్చే విరాళాలతో ప్రత్యేక నిధిని ఏర్పాటు చేసి, దాని ద్వారా ఏ పథకం కిందకు రానివారికి నెలకు రూ. 6,000 ఇవ్వాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో నాయకులు రామకృష్ణ, రాజు, కృష్ణప్ప, శంకర్ నాయక్, గౌరీ, ప్రమీల, సుగుణ, ప్రభావతి, అఖిరున్నిష, విజయ తదితరులు పాల్గొన్నారు.



## భారత సైనికుల దైవబలం కోసం అభిషేకం


అభిషేకం నిర్వహిస్తున్న పోతుకుంట రమేష్ నాయుడు

(అన్నమయ్య ప్రతినిధి ప్రభాతవార్త)

భారత సైనికులకు దైవబలం తోడుండాలని శనివారం రాజంపేటలోని శనేశ్వరాలయం మరియు పంచముఖ ఆంజనేయ స్వామి ఆలయంలో అభిషేకాలు, ప్రత్యేక పూజలు బిజెపి రాష్ట్ర కార్యవర్గ సభ్యులు పోతు గుంట రమేష్ నాయుడు నిర్వహించారు. రాజంపేటలోని పోలి చెరువు కట్టమీద ఉన్న శనీశ్వర స్వామి ఆలయం మరియు పంచముఖ స్వామి ఆలయంలో భారతదేశ సైనికులు పాకిస్తాన్తో యుద్ధం చేస్తున్న సందర్భంలో వారికి దైవ బలం తోడుండాలని శని త్రయోదశి సందర్భంగా శనీశ్వర ఆలయంలో ప్రత్యేక పూజలు తైలాభిషేకం నిర్వహించారు. ఈ సందర్భంగా రమేష్ నాయుడు మాట్లాడుతూ పహల్గాంలో తీవ్రవాదుల దాడి అనంతరం భారత్ పాకిస్తాన్ మధ్య జరుగుతున్న యుద్ధంలో మన సైనికులకు మన పౌరులకు దైవబలం తోడుండాలని వారికి మంచి శక్తిని ఇవ్వాలని యుద్ధంలో విజయ వీరులుగా నిలవాలని ప్రత్యేక పూజలు నిర్వహించామన్నారు. ఈ కార్యక్రమంలో బిజెపి ఓబీసీ మోర్చా రాష్ట్ర అధికార ప్రతినిధి పట్టు పోగుల ఆదినారాయణ. బిజెపి కిసాన్ మోర్చా రాష్ట్ర కార్యవర్గ సభ్యులు బిజెపి పట్టణ అధ్యక్షులు వివి రమణ. బిజెపి సీనియర్ నాయకులు హిమగిరి యాదవ్. బిజెపి పట్టణ ఉపాధ్యక్షులు పి మహేష్. స్థానిక ప్రజలు భక్తులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

## కిశోరి వికాసం.. బాలిక బంగారు భవిష్యత్తుకు పునాది


బాల్య వివాహాల పట్ల అవగాహన కల్పిస్తున్న సిడిపిఓ పద్మావతి

లక్కిరెడ్డిపల్లి : మే 10 ప్రభాతవార్త

మండల పరిధిలోని కోనంపేట గ్రామ సచివాలయం నందు శుక్రవారం ఐసిడిఎస్ సిడిపిఓ పద్మావతి ఆధ్వర్యంలో కిశోర్ వికాసం సమ్మర్ క్యాంపెయిన్ నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఐసిడిఎస్ సిడిపిఓ పద్మావతి మాట్లాడుతూ బాలికలకు 18 సంవత్సరాల వయసు నిండిన తర్వాతే వివాహాలు చేయాలన్నారు. అలాగే ఎవరైనా గుర్తు తెలియని వ్యక్తులు బాలికల దగ్గరికి వచ్చి టచ్ చేయడానికి ప్రయత్నిస్తే గట్టిగా అరవడం కానీ అక్కడి నుంచి పరిగెత్తి ఇంట్లో తల్లిదండ్రులకు తెలియజేయాలన్నారు. బాల్య వివాహాల పట్ల కలిగే దుష్ప్రభావాలు గురించి బాలికల తల్లులకు వివరించారు. అనంతరం బాల్య వివాహ రహిత ఆంధ్ర ప్రదేశ్ ప్రతిజ్ఞ చేయించారు. ఈ కార్యక్రమంలో సిడిపిఓ పద్మావతి, సిపిఓ వెంకట రవికుమార్, సర్పంచ్ లక్ష్మీనారాయణ, సూపర్వైజర్లు లక్ష్మీదేవి, తులసమ్మ, అంగన్వాడీ కార్యకర్తలు అనిషా, నాగమణి, విమల , లక్ష్మి, సుగుణ తదితరులు పాల్గొన్నారు.

## వైభవంగా నరసింహ హోమం

మదనపల్లి మే 10 ప్రభాతవార్త.



పట్టణ సమీపంలోని అనప గుట్ట శ్రీవారిన గర్‌లో వెలసి ఉన్న శ్రీ అభయ లక్ష్మీనరసింహస్వామి ఆలయంలో శనివారం ఉదయం సుదర్శన నరసింహ హోమం వైభవంగా జరిగింది. ఆలయ నిర్వాహకులు రమేష్ స్వామి, ఆలయ చైర్మన్ దయ్యాల మల్రెడ్డి ఆధ్వర్యంలో నరసింహ స్వామి మహోత్సవం వైభవంగా జరిగింది. వందలాది మంది భక్తులు పూజల్లో పాల్గొని స్వామివారిని దర్శించుకుని తీర్థప్రసాదాలు స్వీకరించారు. ఆదివారం నరసింహస్వామి జయంతి సందర్భంగా స్వామివారికి వైభవంగా కళ్యాణోత్సవం వైభవంగా జరగనున్నది. భక్తాదులు పాల్గొని తీర్థప్రసాదులు స్వీకరించాల్సిందిగా వారు కోరారు.

## విద్యాలయానికి బీరువాలు వితరణ


పాఠశాలకు బీరువాలు వితరణ చేస్తున్న పూర్వ విద్యార్థులు

పీలేరు మే 10 ప్రభాతవార్త :

1978, 79 పదవ తరగతి పూర్వ విద్యార్థుల బ్యాచ్ తాము చదువుకున్న విద్యాలయానికి రెండు బీరువాలు వితరణ చేశారని ప్రభుత్వ ఉన్నత పాఠశాల ప్రధానోపాధ్యాయులు డాక్టర్ నటరాజన్ తెలిపారు. శనివారం స్థానిక ప్రభుత్వ ఉన్నత పాఠశాలలు సమావేశమైన నాటి విద్యార్థులు తమ గుర్తుగా పాఠశాలకు రూ.25,000 విలువచేసే రెండు బీరువాలు అందచేశారు. ఈ సందర్భంగా నటరాజన్ మాట్లాడుతూ 45 ఏళ్ల తర్వాత మిత్రబృందం సమావేశమై తమ గుర్తుగా విద్యాలయానికి ఇలాంటి బహుమతులు అందివ్వడం సంతోషించేదగ్గ విషయమన్నారు. అలాగే ఇటీవల ఉద్యోగ విరమణ చేసిన తమ మిత్రుడు రాచపల్లి శ్రీనివాసులును ఘనంగా సన్మానించి, సత్కరించి మిత్రులు ప్రేమ, అభిమానం, ఆప్యాయతలను పంచుకున్నారు. ఈ సందర్భంగా సన్మాన గ్రహీత శ్రీనివాసులు సహ మిత్రులకు కృతజ్ఞతలు తెలుపుకున్నారు. ఈ కార్యక్రమంలో కోడి వాసుదేవ రెడ్డి, మిన్నంరెడ్డి రమేష్ రెడ్డి, ముచెర్ల శ్రీనివాసులు, దేవేంద్ర రెడ్డి, దామోదర్ రెడ్డి, మధుసూదన రెడ్డి, డాక్టర్ శ్రీనివాస్ గుప్త, రవిచంద్ర, సురేంద్ర రావు, మస్తాన్, చెంగల్రాయులు, గిరిధర్, మల్లికార్జున రెడ్డి, ఉత్తమ రెడ్డి, చెంగయ్య, బ్రహ్మానంద రెడ్డి, శ్రీరాములు, ప్రభాకర్, ఎర్రయ్య, తదితరులు పాల్గొన్నారు.

## సింహ వాహనంపై శ్రీ చెన్నకేశవ స్వామి

రాజుపాలెం, మే 10, ప్రభాతవార్త:

మండల పరిధిలోని వెల్లాల పుణ్యక్షేత్రంలో బ్రహ్మోత్సవాల్లో భాగంగా శనివారం మూలవిరాట్ శ్రీ చెన్నకేశవ స్వామి శ్రీదేవి భూదేవి సమేతముగా సింహ వాహనం పైన భక్తులకు దర్శనమిచ్చారు, క్షేత్రంలోని మాడవీధుల్లో స్వామి వారు సింహ వాహనం పైన ఊరేగింపు సాగినది. భక్తులు పెద్ద సంఖ్యలో హాజరై పుణ్యక్షేత్రంలోని శ్రీ సంజీవరాయ స్వామి, శ్రీ చెన్నకేశవ స్వామి, భీమలింగేశ్వర స్వామి ఆలయాల్లో పూజలు నిర్వహించారు. శనివారం నిర్వహించిన పల్లకి సేవ మరియు సింహ వాహనం ఊరేగింపు కార్యక్రమం ఉత్సవ కమిటీ చైర్మన్ జీఎల్ నారాయణరెడ్డి, ఈవో వెంకటరమణ ఆధ్వర్యంలో వైభవంగా నిర్వహించడమైనది. ఈ కార్యక్రమంలో మహిళా భక్తులు పెద్ద సంఖ్యలో హాజరై పూజలు నిర్వహించారు. పుణ్యక్షేత్రంలోని వేద పండితులు శాస్త్రోక్తంగా పూజలు నిర్వహించిన పల్లకి సేవ, సింహవాహనం కార్యక్రమంలో రామ సుబ్బారెడ్డి, ఎన్నం రాంభూపాల్ రెడ్డి, కిషోర్ కుమార్ రెడ్డి, లక్ష్మీ నరసింహారెడ్డి తదితరులు పాల్గొన్నారు.



## అర్హులైన వీఆర్ఏలకు
# పదోన్నతులు కల్పించాలి




బద్వేల్ అర్బన్, మే 10, ప్రభాత వార్త

కడప జిల్లా బద్వేల్ రెవిన్యూ డివిజన్ పరిధిలో రెవెన్యూ శాఖలో పనిచేస్తున్న గ్రామ రెవెన్యూ సహాయకులు వీఆర్ఏల విద్యార్హతలు మేరకు ప్రమోషన్లు కల్పించాలని ఏపీ వీఆర్ఏ వెల్ఫేర్ అండ్ సర్వీస్ అసోసియేషన్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి కొమ్మది ఈశ్వరయ్య ప్రభుత్వాన్ని కోరారు. శనివారం పట్టణం లోని ఎన్జీవో హోం నందు రాష్ట్ర కార్యదర్శి గుర్రాల హరికృష్ణ అధ్యక్షతన ఏర్పాటుచేసిన వీఆర్ఏ ల సమావేశంలో ప్రసంగిస్తూ దీర్ఘకాలికంగా అపరిష్కృతంగా వీఆర్ఏల సమస్యలు ఎక్కడ వేసిన గొంగళి అక్కడే అన్నచందంగా తిష్ట వేసి ఉన్నాయన్నారు. ఉద్యోగుల అభీష్టం మేరకు ఏర్పడిన కూటమి ప్రభుత్వం వీఆర్ఏలకు తక్షణమే ప్రమోషన్లు కల్పించి ఊరట కల్పించాలని ఆయన విజ్ఞప్తి చేశారు. ప్రభుత్వం యొక్క స్పందన కొరకు వీఆర్ఏలు ఎదురుచూస్తున్నారని బద్వేలు రెవిన్యూ డివిజన్ కేంద్రం నూతనంగా ఏర్పడడంతో పాటు డివిజన్ లోని అన్ని తాహాశీల్దార్ కార్యాలయాలలో ఖాళీగా ఉన్న అటెండర్ వాచ్ మెన్ పోస్టుల నందు వీఆర్ఏలను నియమించాలని ప్రభుత్వాన్ని కోరారు. ఇందుకోసం త్వరలో అధికారులను స్వయంగా కలిసి వినతి పత్రాలు ఇవ్వాలని కార్యాచరణ రూపొందించారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర అధ్యక్షులు నల్లిపోగు నాగేశం, రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ నెల్లూరు సురేష్. కడప జిల్లా అధ్యక్షులు కే పుల్లయ్య, జిల్లా ప్రధాన కార్యదర్శి బి నాగసుబ్బయ్య యాదవ్. జిల్లా ఉపాధ్యక్షులు సి.మణికుమార్ ,బద్వేల్ మండలం అధ్యక్షులు గురవయ్య, మండల కార్యదర్శి రాజేష్ కుమార్ ,మండల ఉపాధ్యక్షురాలు నాగరాణి, ఏరియా గౌరవ అధ్యక్షులు వి.వీరశేఖర్, ఏఐటియుసి ఏరియా కార్యదర్శి పి.వి. రమణ, ఏఐవైఎఫ్ మాజీ జిల్లా కార్యదర్శి పి.బాలు,దళిత హక్కుల పోరాట సంఘం జిల్లా నాయకులు వెంకటరమణ. వ్యవసాయ కార్మిక సంఘం పాల్గొన్నారు.

## నేటి నుంచి స్వామివారి బ్రహ్మోత్సవాలు



బద్వేలు, మే 10, ప్రభాతవార్త

బద్వేల్ నియోజకవర్గం వల్లేరవారి పల్లె గ్రామంలో వెలిసిన స్వయంభు శ్రీ లక్ష్మీనరసింహస్వామి దేవస్థానం నందు వైశాఖ మాసం ఆరంభంతో నాల్గవ చివరి శనివారం రెండవ శనివారం శని త్రయోదశి సందర్భంగా స్వామి వారికి ప్రత్యేక తైలాభిషేకం నిర్వహించడం జరిగినది. తదుపరి స్వామివారు నిజరూపంలో భక్తులకు దర్శనం ఇవ్వడం జరిగినది. స్వామి వారిని దర్శించుకోవడం వలన చీడ,పీడ,గ్రహ దోషాలు తొలగిపోయి,అనారోగ్య సమస్యలు, ఋణ బాధలు, దీర్ఘకాలిక సమస్యలు తొలగిపోయి అనుకున్న పనులు సకాలంలో నెరవేరుతాయని ప్రగాఢ నమ్మకం. నవ గ్రహాలన్నీ కూడా శ్రీ లక్ష్మీనరసింహస్వామి వారి ఆధీనంలో ఉండడం చేత స్వామివారిని ఎన్నిసార్లు దర్శించుకుంటే మనకు అంత ఉన్నటువంటి నవగ్రహ దోషాలు, ఋణ విమోచన ఉంటుది అని అందులోనూ శని త్రయోదశి రోజున దర్శించుకోవడం వలన మనకు ఎంతో మేలు జరుగుతుందని వేద పండితులు తెలియజేశారు. 11 నుంచి 13 వరకు జరిగే స్వామి వారి బ్రహ్మోత్సవ కార్యక్రమంలో పాల్గొని స్వామి వారి సంపూర్ణ ఆశీర్వచనం, కరుణాకటాక్షం స్వీకరించవలసినదిగా ఆలయ ప్రధాన అర్చకులు తెలియజేశారు. తదుపరి అన్నదాన కార్యక్రమం నిర్వహించడం జరిగినది. అన్నదాన కార్యక్రమానికి సహకరించిన వారు చెన్నవరం గ్రామానికి చెందిన పొదిలి పెంచలయ్య సతీమణి నాగమ్మ వీరి కుటుంబ సభ్యులు, ఈ కార్యక్రమంలో ప్రముఖులు, గ్రామ ప్రజలు పెద్దలు పాల్గొన్నారు.

## రేపు సుంకేసులలో మొలకల పూర్ణిమ తిరుణాల

ఖాజీపేట, మే 10, ప్రభాతవార్త:



ఖాజీపేట మండల పరిధిలోని కె.సుంకేసుల గ్రామం నందు రేపు అనగా సోమవారం నాడు వైశాఖ మాస శుద్ధ పౌర్ణమి సందర్భముగా మొలకల పూర్ణిమ తిరుణాల మహోత్సవమును శ్రీ వీరాంజనేయ స్వామి దేవాలయ ప్రాంగణమునందు వైభవోపేతముగా నిర్వహించనున్నట్లు నిర్వాహకులు తెలిపారు. ఉదయం నుంచి అతి పురాతనమైన ఆంజనేయ స్వామి ఆలయము నందు వెలసిన శ్రీ వీరాంజనేయ స్వామి వారికి ప్రత్యేక పూజలు నిర్వహిస్తామని తెలిపారు. అలాగే ఉదయం ఏడు గంటలకి రెండు ఎద్దుల బండ్లకు పరుగుపందెం నిర్వహిస్తామని ఇందులో గెలుపొందిన వృషభరాజములకు మొదటి బహుమతిగా 10016 రూపాయలు, రెండవ బహుమతిగా 6500 రూపాయలు, మూడవ బహుమతిగా 6000 రూపాయలు, నాలుగో బహుమతిగా 5016 రూపాయలు ప్రధానం చేయనున్నట్లు , అలాగే వృషభరాజములకు బండలాగుడు పోటీలను ఏర్పాటు చేసినట్లు 20 గజములకు మించి ఎక్కువ దూరం బండలాగిన వృషభరాజములకు మొదటి బహుమతిగా 40,000 రూపాయలు, రెండవ బహుమతిగా 30 వేల రూపాయలు, మూడవ బహుమతిగా 15 వేల రూపాయలు, నాలుగవ బహుమతిగా 10 వేల రూపాయలు, ఐదవ బహుమతిగా ఎనిమిది వేల రూపాయలు, ఆరో బహుమతిగా 6000, ఏడవ బహుమతిగా 5016 రూపాయలు, ఎనిమిదవ బహుమతిగా 4వేల రూపాయలు, తొమ్మిదవ బహుమతి గా 3 వేల రూపాయలు బహూకరించనున్నట్లు నిర్వాహకులు తెలిపారు. ఉదయం ఏపీఐఐసీ మాజీ డైరెక్టర్ దుగ్గిరెడ్డి గంగాధర్ రెడ్డి, సుధామణి ఖాజీపేట ఉప సర్పంచ్ గార్లచే అల్పాహార విందు మరియు మధ్యాహ్నం సుంకేసుల గ్రామ ప్రజల మరియు భక్తమిత్రాదుల సహాయసహకారాలతో అన్నదాన కార్యక్రమం నిర్వహించనున్నట్లు కమిటీ వారు తెలిపారు.

## భారత సైనికుల క్షేమాన్ని కాంక్షిస్తూ ప్రత్యేక పూజలు



బద్వేలు, మే 10 , ప్రభాతవార్త

బిజెపి జాతీయ పార్టీ ఆదేశాల మేరకు, రాష్ట్ర పార్టీ సూచన మేరకు పహల్గామ్ ఉగ్రవాదుల దాడికి ప్రతి చర్యగా భారత ప్రభుత్వం చేపట్టిన ఆపరేషన్ సింధూర్ విజయవంతం అవ్వాలని, భారత సైనికులు, ప్రజలు క్షేమంగా ఉండాలని కోరుకుంటూ బిజెపి కడప పార్లమెంట్ కన్వీనర్ బొమ్మన సుబ్బరాయుడు ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఆయన శనివారం బద్వేల్ పట్టణం లోని శ్రీ వెంకటేశ్వర స్వామి దేవాలయం నందు పార్టీ నాయకులతో కలిసి స్వామివారికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ భారత్ చేపట్టిన దండయాత్రతో పాకిస్తాన్‌కు వెన్నులో వణుకు పుడుతోందని, అయినా పాకిస్తాన్ మేకపోతు గంభీర్యం ప్రదర్శిస్తోందనీ అన్ని దేశాలకు అర్థమైందన్నారు. ప్రధాని మోదీ తీసుకున్న నిర్ణయానికి దేశ ప్రజలందరూ కట్టుబడి ఉన్నారని ఈ దాడులలో మన భారత సైనికులకు, సరిహద్దు ప్రజలకు ఎలాంటి ప్రాణనష్టం జరగకూడదని ఆ దేవుడిని ప్రార్థిస్తున్నానని తెలిపారు. ఈ కార్యక్రమంలో బద్వేల్ నియోజకవర్గం అసెంబ్లీ కన్వీనర్ భాస్కర్ రెడ్డి, బీజేవైఎం జిల్లా అధ్యక్షులు బొమ్మన విజయ్, బీజేవైఎం జిల్లా ప్రధాన కార్యదర్శి అశోక్ కుమార్ రెడ్డి, బద్వేల్ పట్టణ అధ్యక్షులు ధర్మి శెట్టి వెంకటసుబ్బయ్య, బద్వేల్ రూరల్ మండల అధ్యక్షులు వెంకటసుబ్బారెడ్డి, ఆర్ ఎస్ ఎస్ రామకోటి రాజు, ఈశ్వరయ్య, బిజెపి నాయకులు వనం నరసింహులు, సుధాకర్ రెడ్డి తదితరులు పాల్గొనడం జరిగింది.

## కాకతీయ కమ్మ సంఘం అన్న ప్రసాద వితరణ

రాజంపేట అర్బన్, మే10 ప్రభాతవార్త



పెంచలకోన నృసింహ క్షేత్రంలో శ్రీ కాకతీయ కమ్మ అన్నదాన సేవా సమాజం ఆధ్వర్యంలో స్వామి బ్రహ్మోత్సవాలలో భాగంగ కోన కు వచ్చిన భక్తులకు చక్కగా రుచికరమైన అన్న ప్రసాద వితరణ చేశారు. ఆది, సోమ వారాలలో కూడా ఏర్పాటు అన్న ప్రసాద వితరణ అందిస్తున్నట్లు తెలిపారు. ఈ సదవకాశాన్ని భక్తులు వినియోగించి కోవాలని అధ్యక్షుడు లక్ష్మి నారాయణ., ఉపాధ్యక్షులు కొల్లపనేని బుజ్జి బాబు, శివాజీ, తాళ్లూరు వెంకటేశ్వర్లు నాయుడు, నూతలపాటి సుధాకర్ నాయుడు, సింగన నారాయణ, పెనిగలపాటి తదితరులు కోరారు. డిల్లీ లో గ్రూప్ 1 ఆఫీసర్ గా ఉన్న డిప్యూటీ కలెక్టర్ సింగన కృష్ణ చైతన్య, గుజరాత్ కస్టమ్ ఆఫీసర్ నల్లబోతు మోహన్ కృష్ణ ,తదితరులు ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు. ఇది ఆ లక్ష్మీ నరసింహ స్వామి తమకు కల్పించిన భాగ్యముగా భావించి కార్యక్రమం నిర్వహిస్తున్నామని అన్నారు.

## టిడిపి నేత వెంకట నరసయ్య
## నివాళులర్పించిన అతికారి కృష్ణ



సిద్దవటం మే 10 ప్రభాతవార్త :

మండలంలోని నేకనాపురం గ్రామానికి చెందిన టిడిపి సీనియర్ నేత ఎద్దుల వెంకట నరసయ్య శనివారం తన స్వగృహంలో గుండె నొప్పితో మృతి చెందాడు. ఈ విషయాన్ని తెలుసుకున్న రాజంపేట జనసేన పార్టీ సమన్వయకర్త అతికారి కృష్ణ, ఏపీ పంచాయతీ రాజ్ ఆర్గనైజింగ్ సెక్రటరీ కుప్పాల వెంకటసుబ్బయ్య,టిడిపి పార్లమెంటు ఉపాధ్యక్షుడు పుత్తా రామచంద్రయ్యలు వెంకట నరసయ్య పార్థివ దేహానికి ఘన నివాళులర్పించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ గత కొన్నేళ్లుగా టిడిపి పార్టీలో క్రియాశీలకంగా ఉంటూ పార్టీ కోసం అంకితభావంతో పనిచేశారన్నారు. మండలంలో టిడిపి సీనియర్ నేతను కోల్పోవడం చాలా బాధాకరమన్నారు. ఆయన కుటుంబానికి ఎల్లవేళలా అందుబాటులో ఉంటామని వారి కుటుంబానికి భగవంతుడు మనోధైర్యాన్ని ఇవ్వాలని వారు కోరారు. ఈ కార్యక్రమంలో టిడిపి పార్లమెంటు అధికార ప్రతినిధి చలపాటి చంద్ర, అవ్వారు రవిశంకర్, దేరంగుల శ్రీకాంత్, పల్లె సుబ్బరాయుడు, వీరనాల రామచంద్రయ్య మహబూబ్ బాషా తదితరులు పాల్గొన్నారు.




## నేడు ఇడమడకలో గంగ జాతర ఉత్సవాలు

దువ్వూరు, మే 10, ప్రభాతవార్త:

మండల పరిధిలోని ఇడమడక గ్రామంలో ఆదివారం గంగ జాతర ఉత్సవాలు నిర్వహిస్తున్నట్లు గ్రామ పెద్దలు తెలిపారు. ఆదివారం ఉదయం పాలేటి యాగం, బోనాలు, మద్దిమాను యాగం, ఆవుల పందెరం తదితర పూజా కార్యక్రమాలు ఉంటాయని అన్నారు. అలాగే భక్తులకు అన్నదాన కార్యక్రమం కూడా ఏర్పాటు చేశామన్నారు. గంగ జాతర ఉత్సవాల సందర్భంగా బండ లాగుడు పోటిలు నిర్వహిస్తున్నట్లు నిర్వాహకులు తెలిపారు.
















కావలసిన సెంటర్లు

అన్నమయ్య జిల్లా

నందలూరు, ఒబులవారిపల్లె, వీరబల్లి
మొలకలచెరువు, బి కోత్తకోట,
పెద్దతిప్పసముద్రం
రాయచోటి రూరల్, రాయచోటి అర్బన్

కడప జిల్లా

కడప క్రైం, కడప కలెక్టరేట్, సికెదిన్నె
వల్లూరు, కల్సపాడు, మైదుకూరు రూరల్
అట్లూరు, వేముల, మైలవరం
జమ్మలమడుగు రూరల్, పులివెందుల రూరల్

ఇంటర్వ్యూ తేదీలు : 07.05.2025 నుండి 10.05.2025 వరకు
మీ పూర్తి బయోడేటాతో ఈ క్రింది చిరునామాలో సంప్రదించగలరు.

వార్త కార్యాలయం, డోర్ నెం. 1-2237, హౌసింగ్ బోర్డు కాలని, విశ్వేశ్వరయ్య సర్కిల్ దగ్గర, రైల్వేస్టేషన్ రోడ్డు, కడప.
సెల్ నెం. 9848787289, 8919566086

# ఈనెల 16న కువైట్ లో మినీ మహానాడు

రాజంపేట అర్బన్, మే10 ప్రభాతవార్త

ఈనెల 16న కువైట్లో మినీ మహానాడు నిర్వహించేందుకు అక్కడి ప్రవాసదరులు నిర్ణయించారు ఈ మేరకు శనివారం సాయంత్రం మినీ మహానాడుకు సంబంధించిన వాల్ పోస్టర్లను ఆవిష్కరణ చేశారు. మినీ మహానాడు 2025తో పాటు శ్రీ నందమూరి సినీ వజ్రోత్సవ వేడుకలను కూడా ఒకే వేదికపై నిర్వహించనున్నారు.కువైట్ ఎన్ఆర్ఐ టిడిపి వారి ఆధ్వర్యములో ఈ వేడుకలు జరుగుతాయని పేర్కొన్నారు.16సాయంత్రం 4 గంటలనుండి బాయ్స్ స్కౌట్ ఆడిటోరియం, హవల్లీ ,కువైట్ లో జరిగే ఈ కార్యక్రమంలో ఆంధ్రప్రదేశ్ అసెంబ్లీస్పీకర్ చింతకాయల అయ్యన్న పాత్రుడు ,మాజీ ఎంఎల్సీ టీ డిజనార్ధన్ ,ముఖ్య అతిథులుగా సినీ నటుడు నారా రోహిత్ ,ఆర్యవైశ్య కార్పొరేషన్ ఛైర్మెన్ దుండి రాకేష్, ఆర్యవైశ్య కార్పొరేషన్ ఛైర్మెన్, ఎన్ఆర్ఐ గల్ఫ్


కువైట్లో మినీ మహానాడు వాల్ పోస్టర్లు విడుదల చేస్తున్న నేతలు

కౌన్సిల్ రావి రాధాకృష్ణ ,తెలుగు యువత అధికార ప్రతినిధి బండారు వంశీ కృష్ణ ,సింగర్ సింహ తదితరులు పాల్గొంటారు.కువైట్లో ఉన్న నారా, నందమూరి, పవన్ కల్యాణ్ (మెగా)అభిమానులు, తెలుగుదేశం, జనసేన ,బీజేపీ నాయకులు, కార్యకర్తలు మరి ముఖ్యంగా మన తెలుగింటి ఆడపడుచులు అందరూ తప్పకుండా విచ్చేసి ఈ కార్యక్రమాన్ని జయప్రదం చేయవలసిందిగా కువైట్ ఎన్ ఆర్ ఐ టిడిపి సుగవాసి యువసేన కంచన రెడ్డిశేఖర్ కోరారు.